తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :02, సంచిక : 329 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం మార్చి 07, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




### ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు

## కేబినెట్ ఆమోదం

- ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని సిఎం ఆదేశం

**హైదరాబాద్,మార్చి 06(తెలుగు - వెలుగు):** ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ కొనసాగింది. మాల, మాదిగ, డక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల వివరాలు 2లో

## కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

- ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
- ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం
- సిఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా..?
- మీడియా సమవేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,06(తెలుగు - వెలుగు):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దీ నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు



స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన ఆనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు వివరాలు 2లో

## అసత్య ప్రచారాలు చేస్తూ పరువునష్టం కేసు వేస్తాం : టీజీపీఎస్సీ




### కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కవర్గం

## సంతోషంగా లేరు

- స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు
- రేవంత్‌రెడ్డి అవగాహన లేని పాలనతో కష్టాలు : హరీశ్‌రావు



**హైదరాబాద్, 06(తెలుగు - వెలుగు):** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఓ వర్గం సంతోషంగా లేరని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పాలనపై అవగాహన సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనరాహిత్యంతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్‌ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. వివరాలు 2లో



### తెలంగాణ కేబినేట్

## కీలక నిర్ణయం

- 10,950 విలేజ్ లెవెల్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఆమోదం
- సిఎం రేవంత్‌తో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి భేటీ

**హైదరాబాద్, 06(తెలుగు - వెలుగు):** తెలంగాణ ముఖ్యమంత్రి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం దాదాపు ఆరు గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. ఈ భేటీలో మంత్రిమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలు 2లో

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు

- ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి ఒప్పందం
- మంత్రుల ఘాటు విమర్శలు





### పాతబస్తీ బహద్దూర్‌పురలో

## అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మార్చి 06(తెలుగు - వెలుగు):**పాతబస్తీలోని బహదూర్‌పురా లో గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. లారీ మెకానిక్ వర్క్‌షాప్‌లో చెలరేగిన మంటలు సమీపంలోని చెట్లకు వ్యాపించాయి. దీంతో స్థానికుల తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. ఘటనకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గతంలో కూడా ఇదే మెకానిక్ వర్క్‌షాప్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

## సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరం

- మృతులను గుర్తించేందుకు కేరళ జాగిలాలు



## బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

- రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబరాలు



**హైదరాబాద్, 06(తెలుగు - వెలుగు):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం నెలకొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా వివరాలు 2లో



## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ఊరట

తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.

## తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఫ్యూచర్ సిటీ బోర్డుకు సైతం మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే నదీ జలాల అంశంపై ప్రత్యేక కమిటీ వేయాలని నిర్ణయించింది. ఉగాది నుంచి 'భూ భారతి' అమలు చేయాలని తీర్మానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర యువతకు మంత్రిమండలి శుభవార్త చెప్పింది. 10,950 విలేజ్ లెవెల్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. అలాగే కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 217 పోస్టులు, 10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలావుంటే ఉదయం సిఎ రేవంత్ రెడ్డిని టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని చెప్పారు.

## ఎమ్మెల్సీ కావాలని అడగబోను

### - కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,మార్చి 06(తెలుగు - వెలుగు):** తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కావాలని దేబురించే పరిస్థితి తనకు లేదన్నారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో మీడియా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు.2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్‌కు స్వయంగా చెప్పాలని ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.

## బిజెపితో బిఆర్ఎస్ చీకటి ఒప్పందం

### - ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందన్న మల్లు రవి

**హైదరాబాద్,06(తెలుగు - వెలుగు):** గెలుపునకు మేమందరం బాధ్యత తీసుకున్నాం.. ఓటమి కూడా సమిష్టి బాధ్యత అని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. బీజేపీ– బీఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందంలో భాగంగా బీఆర్ఎస్ పూర్తిగా బీజేపీ అభ్యర్థులకు సపోర్ట్ చేసిందని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ హవా చూపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సభ్యుల ఓటమిపై ఎంపీ మల్లు రవి ఢిల్లీలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవక పోగా, డిపాజిట్లు పోగొట్టుకున్నారని విమర్శించారు. బీజేపీ ఎమ్మెల్సీల సంఖ్య 3కు పెరిగిందని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వానికి, ప్రజలకు ఒరిగేది ఏం లేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఫలితాలు చూపించి సంబురాలు చేస్తుంటే, ఆశ్చర్యంగా ఉందన్నారు. 'బీఆర్ఎస్ నేతలపై ఉన్న కేసుల విషయంలో భయపెట్టి, రహస్య ఒప్పందం చేసుకున్నారు. ఎన్నికలకు ఇతర ఎన్నికలకు సంబంధం ఉండదు. స్థానిక సంస్థల ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధం లేదు. రెండు సీట్లు రాగానే, బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అన్ని మేమే గెలుస్తాం అంటున్నారు. ఇప్పుడు ఎన్నికలు పెడితే 100 సీట్లల్లో కాంగ్రెస్ గెలుస్తుంది. ఎమ్మెల్యేల కోటాలో కచ్చితంగా సామాజిక న్యాయం ఉంటుంది. ఇన్‌ఛార్జ్‌లు ఎవరు వచ్చినా అందరిది కాంగ్రెస్ సిద్ధాంతమే. గాంధీ సిద్ధాంతాలను మీనాక్షి నటరాజన్ అనుసరిస్తున్నారు.'అని ఎంపీ మల్లు రవి వ్యాఖ్యానించారు.



# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని షన్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి అభినందించారు.

# అసత్య ప్రచారాలు చేస్తూ పరువునష్టం కేసు వేస్తాం : టీజీపీఎస్సీ




**హైదరాబాద్,మార్చి 06(తెలుగు - వెలుగు):**తెలంగాణ పబ్లిక్ కమీషన్ (టీజీపీఎస్సీ) మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు మొత్తం 7 పేపర్లకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు మొత్తం 31,383 మంది క్వాలిఫై అవగా కేవలం 21,093 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే 67.17 శాతం మాత్రమే పరీక్ష రాశారన్నమాట. దీని ప్రకారం ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు. మరోవైపు గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల వెల్లడికి ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తుంది. అయితే తాజాగా గ్రూప్ 1 ఉద్యోగాలపై కొందరు వ్యక్తులు తప్పుడు వార్తలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా వీటిపై స్పందించిన టీజీపీఎస్సీ ఆ వార్తలను ఖండించింది. సోషల్ మీడియాలో జరుగుతోన్న అసత్య ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పరువునష్టం దావా వేస్తామంటూ కమిషన్ ప్రకటించింది. అతి త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేసింది. మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని.. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు చేసుకోవచ్చని పేర్కొంది. అంతేకాకుండా గ్రూప్ 1 నియామక ప్రక్రియ పారదర్శకంగానే జరుగుతోందని, ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకున్నామనీ పేర్కొంది. సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను అభ్యర్థులు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. టీజీపీఎస్సీ గ్రూప్ -1 పోస్టుల అమ్మకమంటూ సోషల్‌మీడియాలో గత కొన్ని రోజులుగా జోరుగా ప్రచారం జరగడంతో టీజీపీఎస్సీ స్పందించింది. తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై మార్చి 5 బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అలాగే సైబర్ క్రైమ్స్ డీసీపీకి సైతం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. గ్రూప్ 1 ఆశావాహుల్లో అపోహలు, గందరగోళం సృష్టించేందుకు నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ పరువునష్టం దావా వేసినట్టు కమిషన్ ఇన్‌చార్జ్ కార్యదర్శి సుమతి తెలిపారు. గ్రూప్1 ఫలితాలను పారదర్శకంగా ప్రాసెస్ చేస్తున్నామని, ఏ అభ్యర్థికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరు

(మొదటి పేజీ తరువాయి)

పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకా యిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదన్నారు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. కొం దరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మొద్దునిద్రను వీడి తక్షణమే స్కాలర్షిప్ బకా యిలను విడుదల చేయాలని, విదేశీ విద్య పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి పేదలకు విదేశాల్లో చదివే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ఊరట

### • మూడు కేసుల్లో నిర్దోషిగా తేల్చిన కోర్టు



**హైదరాబాద్,మార్చి 06(తెలుగు - వెలుగు):** మూడు కేసుల్లో రాజా సింగ్‌ను కోర్టు నిర్దోషిగా తేల్చింది. గతంలో విద్వేషపూరిత ప్రసంగం, ఎన్నికల ర్యాలీ, శ్రీరామ నవమి ర్యాలీ అనుమతి ఉల్లంఘనకు సంబంధించిన మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులను విచారించిన నాంపల్లిలోని ప్రత్యేక కోర్టు బీజేపీ శాసనసభ్యుడు టి. రాజా సింగ్‌ను నిర్దోషిగా ప్రకటించింది. మంగళ్‌హాట్, షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో ఈ కేసులు నమోదయ్యాయి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై 2022లో పోలీసులు పీడీ యాక్ట్ పెట్టారు. 2022 ఫిబ్రవరి 19న మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు ఆధారంగా పీడీ యాక్ట్ ప్రయోగించారు. అరెస్టు చేసి, చర్లపల్లి జైలుకు తరలించారు. రాష్ట్రంలోనే తొలిసారి ఒక ఎమ్మెల్యేపై పీడీ యాక్ట్ ప్రయోగించడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. మతపరమైన కామెంట్లు చేశారనే ఆరోపణలతో రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ టైమ్?లో 41 సీఆర్‌పీసీ నోటీసులు ఇవ్వలేదని, సుప్రీంకోర్టు గైడ్?లైన్స్ పాటించలేదని రాజాసింగ్ రిమాండ్‌ను నాంపల్లి కోర్టు తిరస్కరించింది. ఆయనను విడుదల చేయాలని ఆదేశించింది. రాజాసింగ్ రిమాండ్ రిజెక్ట్ కావడంతో పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకున్నారు. ఆయనపై లోగడ నమోదైన కేసులను కొత్తగా పరిశీలించారు. పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు అనుకూలంగా మంగళ్‌హాట్, షాహినాయత్ గంజ్ స్టేషన్లలో నమోదైన కేసులు గుర్తించారు. తాజాగా ఈ కేసుల్లో రాజా సింగ్ నిర్దోషిగా తేలారు.

# బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

జోష్ కనిపిస్తోంది. పార్టీ కార్యాలయం వద్ద గత రెండురోజులుగా సందడి వాతావరణం కనిపిస్తోంది. వచ్చిపోయే వారితో పాటు, ఒకరినొకరు అభినందనలు తెలుసుకుంటున్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోనూ ఇదే జోష్ చూపాలని పార్టీ నేతలు చర్చిస్తున్నారు. ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఛరిష్మా తెలంగాణలో డబుల్ ఇంజిన సర్కార్ తథ్యమని కమలనాథులు అంటున్నారు.వచ్చే స్థానిక సంస్థలు, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని యోచన చేస్తోంది. త్వరలోనే ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ప్రధాని మోదీతో సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సమన్వయం చేస్తున్నారు. కరీంనగర్– నిజామాబాద్– ఆదిలాబాద్– మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా బీజేపీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ నేతల్లో సంబరాలు అంబరాన్నంటాయి. టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య ,పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు.తెలంగాణలో కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డిలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ.. 'బీజేపీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదలు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీ అభ్యర్థులకు అభినందనలు. ప్రజల మధ్య ఉంటూ వారి కోసం ఎంతో శ్రద్ధతో పనిచేస్తున్న బీజేపీ కార్యకర్తలను చూసి నేను చాలా గర్వపడుతున్నాను' అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు

### • ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి ఒప్పందం
### • మంత్రుల ఘాటు విమర్శలు



**హైదరాబాద్,మార్చి 06(తెలుగు - వెలుగు):** ఎమ్మెల్సీ కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిజెపి, బిఆర్ఎస్ కుట్ర చేసిందని తెలంగాణ ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై గాంధీభవన్ లోఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ కలిసి రంజాన్ గిఫ్ట్ ఇచ్చాయా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కలిసి పని చేశాయని బిఆర్ఎస్ బలం అంతా పెట్టి బిజెపికి సపోర్ట్ చేసిందని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఆ రెండు పార్టీలు కలిసి ఓడించాయని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చానన్నారు. తాము బిజెపికి ఎన్నో గిఫ్టులు ఇచ్చామని, త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించడానికి భాజపా, భారాస కలిసి పనిచేశాయన్నారు. పట్టభద్రులకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా, భారాస రెండూ కలిసే కాంగ్రెస్‌ను ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఫలితాలపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'అభ్యర్థిని పెట్టకుండా భాజపాతో కలిసి భారాస కుమ్మకయ్యిందని అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకటే అని తేలిందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిద్దరు ఎవరికి ఓటేశారో చెప్పాలి. తక్కువ ఓట్లతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఈ ఓటమిపై సమీక్షించుకుంటామని అన్నారు. ఇదిలావుంటే అంబర్‌పేటలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. నియోజకవర్గంలో బాగ్ అంబర్‌పేట, నల్లకుంట, బర్కత్‌పురా ప్రాంతాల్లో రూ.4.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్, అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రోహిన్ రెడ్డి పలువురు నేతలు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు? బిఆర్ఎస్ పాలనలో రాష్టంలో ఆర్థిక విధ్వసం జరిగిందని అన్నారు. రాష్టాల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు. రాష్టాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించట్లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు కిషన్ రెడ్డి అడ్డొస్తున్నారని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరం

### • మృతులను గుర్తించేందుకు కేరళ జాగిలాలు



**నాగర్ కర్నూలు,మార్చి 06(తెలుగు - వెలుగు):** నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన 8 మంది జాడను గుర్తించేందుకు సహాయక చర్యలు వేగవంతమయ్యాయి. ఇందుకోసం కేరళ నుంచి ఆర్మీ హెలికాప్టర్లలో రెండు క్యాడవర్ జాగిలాలను తీసుకువచ్చారు. కేరళ ప్రత్యేక పోలీసు బృందం, జిల్లా కలెక్టర్ సంతోష్.. విపత్తు నిర్వహణ అధికారులతో సమావేశమయ్యారు. 8మంది చిక్కుకున్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సమస్యాత్మకంగా మారిన బురద, మట్టిని తొలగించేందుకు అధికారులు తొలిసారి వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారిని కనుగొనేందుకు అధికారులు 13 రోజులుగా చేస్తున్న కృషి ఫలించడం లేదు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైన్స్, హైడ్రా తదితర ఏజెన్సీల నిపుణులు బురద తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. ఫలితం తేలకపోవడంతో తొలిసారిగా వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. టన్నెల్ బోరింగ్ మిషిన్(టీబీఎం)పైన, చుట్టుపక్కల పేరుకుపోయిన బురదపై వీటితో నీటిని పంప్ చేస్తున్నారు.మరోవైపు సొరంగంలో ప్రమాదకరంగా ఉన్న షీర్‌జోన్ ప్రాంతంలో రోబోల సేవలను వినియోగించే అవకాశాన్ని పరిశీలించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎన్‌వీ రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్‌ను సందర్శించింది. సీఎం రేవంత్‌రెడ్డి టన్నెల్‌ను సందర్శించిన సమయంలో అవసరమైతే రోబోలను వినియోగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు...



తెలంగాణ రాష్ట్రంలోని ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు మొదలవునున్నాయి. ప్రతి రోజు రోజుకు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు నిర్వహించనున్నారు. ఉదయం 8 గం. నుంచి మధ్యాహ్నం 12:30 గం. వరకు తరగతులు జరుగనున్నయని10వ తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మాత్రం మధ్యాహ్నం తరగతులు నిర్వహించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకూడదని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు.

## భారత్‌కు అప్పగించొద్దు...



ముంబయి భీకర ఉగ్రదాడి ఘటనలో దోషిగా తేలిన తహవూర్ రాణా మరోసారి అమెరికా కోర్టు మెట్లెక్కి భారత్ పై ఆరోపణలు చేశాడు. తన అప్పగింతను అత్యవసరంగా నిలిపివేయాలని యూఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు వేశాడు. భారత్ కు పంపిస్తే అక్కడ తనను చిత్రహింసలకు గురిచేస్తారని ఆరోపించాడు. ఇటీవల రాణా అప్పగింతపై ట్రంప్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే భారత్ కు అప్పగించే ఆలోచనలు ట్రంప్ ప్రభుత్వం ఉందని భారత్ కు ద్రోహం చేసిన వ్యక్తిని భారత ప్రభుత్వానికి అప్పగించాలని భారతదేశ ప్రజలు అంటున్నారు.

## రంజాన్ మాసంలో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి : ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 06** రంజాన్ మాసం ప్రారంభం అయినా నేపథ్యంలో ముస్లిం సోదరులు పాటించే పవిత్రమైన ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలను దృష్టిలో పెట్టుకుని అన్ని మసీదుల పరిసర ప్రాంతాల్లో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి అన్ని వార్డుల్లోని వీధి లైట్లు, పారిశుధ్యం, మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ గురువారం రోజున నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ కు ఎంఐఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

## ఘనంగా వివేకానంద నగర్ శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి వారి 5వ వార్షికోత్సవ వేడుకలు...

**- వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో గల శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి వారి 5వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్, ప్రసాద్, నాని, నాగేశ్వరరావు, కృష్ణం రాజు, కుమార్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఫార్ములాతో దోమల నివారణకు చర్యలు: ఇఓఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి





**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** గ్రామ పెద్దలు పుట్ట గంగాధర్ చౌదరి, ఆరుమిల్లి అమ్మన్నచౌదరి సూచన మేరకు దోమల నివారణకు ప్రత్యేక ఫార్ములతో గ్రామమంతా ఒకేసారి పిచికారి చేయడం జరిగిందని పంచాయతీ విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి తెలిపారు. గురువారం ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ పెదపూడి పంచాయతీ కార్యదర్శి ఉషారాణి ఆధ్వర్యంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్, అగ్రికల్చరల్ అసిస్టెంట్లతో ఎనిమిది టీములుగా ఏర్పడి దోమల నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ విధంగా ఒకేసారి చర్యలు చేపట్టడంతో దోమల నివారణ సాధ్య పడుతుందని లేనిపక్షంలో మిగిలిన దోమల వలన ఉత్పత్తి పెరిగి దోమల నివారణ సాధ్యం కాదని చెప్పారు. ఇప్పటికే 11 గ్రామాల్లో ఈ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ఇఓఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి వివరించారు.

## పెద్ద శంకరంపేటలో బిజెపి కార్యకర్తల విజయోత్సవ సంబరాలు..

- **తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయశక్తిగా భారతీయ జనతా పార్టీ..**
- **బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్..**



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 6:** రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ తెలిపారు.. అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం సాధించిన నేపథ్యంలో గురువారం పెద్ద శంకరంపేట కేంద్రం లో అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసించాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కూడా బిజెపి విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.. నేడు ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆయన పేరు ప్రతి ఓటర్ నోట్లో వినిపిస్తుందన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండలం ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండల శ్రావణ్ కుమార్ .. బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి.. కొత్తపేట శ్రీశైలం.. మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీ కాశీ విశ్వనాథ సహిత అన్నపూర్ణేశ్వరి నూతన దేవాలయ నిర్మాణం పనులు ప్రారంభం...

- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులచే శంకుస్థాపన...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణములో నూతనంగా శ్రీ కాశీ విశ్వనాథ సహిత అన్నపూర్ణేశ్వరి దేవాలయ నిర్మాణం పనులు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. వి.ఎన్.ఆర్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు,యామిని దంపతుల కరకమలములచే భూమి పూజ కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆ పరమశివుని కృపతో ఆలయ నిర్మాణ పనుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తి కావాలని వచ్చే సంవత్సరం శివరాత్రి వరకు శ్రీ కాశీ విశ్వనాథ మరియు అన్నపూర్ణేశ్వరి దేవతల దర్శన భాగ్యం భక్తులకు కలగాలని మనస్ఫూర్తిగా శివపార్వతులను వేడుకొని దృఢ సంకల్పం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, నాయకులు అయినేని సుదర్శన్ రావు, నాయినేని సూర్యారావు, కుర్మయ్యగారి సుదర్శన్ రావు, వడ్డేపల్లి భూపతి రావు, వడ్డేపల్లి మురలీధర్ రావు, గొట్టిముక్కుల భాస్కర్ రావు, భగవాన్, కిషోర్, కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాల, కొమురవెల్లిలలో కాషాయ జెండా ఎగురవేస్తాం







**చేర్యాల :(తెలుగు-వెలుగు ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా చేర్యాల/కొమురవెల్లి మండలాలలో బీజేపీ సంబురాలు :భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం చేర్యాల,కొమరవెల్లి మండల కేంద్రాలలో తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల నియోజకవర్గాలలో విజయ దుందుభి మోగించిన సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు,బూర్గోజు నాగరాజు ల ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో బాణాసంచా కాల్చి పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంచడం జరిగింది. అనంతరం కార్యకర్తలతో మండలాధ్యక్షులు సంజీవులు,బూర్గోజు నాగరాజు లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్ల తో సహా సర్పంచులు, ఎంపీటీసీలు,జెడ్పిటిసిలు , మున్సిపాలిటీ లలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేసి చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో తప్పనిసరిగా కాషాయ జెండా ఎగురవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ అసెంబ్లీ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి,చేర్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు మన్నే సత్యవర్ధన్, నాయకులు కర్క తిరుపతి రెడ్డి,పుర్మ సంజీవరెడ్డి, కొట్టె చంద్రమౌళి, కుర్రారం బాలనర్సయ్య, సిద్దిపేట జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమాసురేష్ రెడ్డి, తోకల ఉమారాణి,ముచ్చేంతుల సిద్ధారెడ్డి,కాటం సురేందర్,సిద్దులు, రాందాసు,షాదుల్ల, బాలరాజ్, పాండు,గీత సెల్ జిల్లా కన్వీనర్ ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్, కుడి కుడి మల్లేశం , గుర్రాల రాములు , కొయ్యడ నవీన్ గౌడ్ మహిళా నాయకురాలు బూర్గోజు స్వరూప,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య,మండల ఉపాధ్యక్షులు జనగామ తిరుపతి గౌడ్, బ్రాహ్మణులపల్లి బాబు, యువ మోర్చా మండల అధ్యక్షులు సానాదీ కరుణాకర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మెరుగు హరి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి అక్కెనపల్లి సంపత్ రెడ్డి,గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు స్వాములపల్లి శ్రీనివాస చారి, దండు బాలచందర్, జాప అనిల్ ముదిరాజ్ మరియు భకి బాల్ నర్సు తో పాటు ఈ కార్యక్రమం లో కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి ఆలయం 5వ వార్షికోత్సవ వేడుకలు..

- **ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ కాలనిలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణం నందు వెలిసిన శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి ఆలయం యొక్క 5'వ వార్షికోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, వారి సతీమణి యామిని తో కలిసి అభయాంజనేయ స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని సతీసమేతంగా స్వామి వారి దివ్యదర్శనం చేసుకుని హనుమాన్ చాలీసా చదివారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులకు వేదఆశీర్వచనం ప్రసాదించాగా, ధార్మిక కార్యక్రమాలతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అభయ ఆంజనేయ స్వామిని వారు వేడుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎనుముల రేవంత్ రెడ్డి మీద సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న టిఆర్ఎస్ నాయకుల పై చర్యలు తీసుకోండి..

- **కెపిహెచ్బి కాలనీ సిఐకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి ఫోటోలు మార్ఫింగ్ చేసి వివిధ సోషల్ మాధ్యమాలు ద్వారా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న బి ఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ అనుచరుడు చాంద్ పాషా అనే వ్యక్తి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది గా కోరుతూ కెపిహెచ్బి సిఐ రాజశేఖర్ రెడ్డికి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఫిర్యాదు చేశారు. కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాపరెడ్డి, బి సంజీవ్ రావు, తూము వినయ్ కుమార్, ఓబీసీ సెల్ చైర్మన్ మేకల దేవ సాయం రవి, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, గిరినాయుడు, బచ్చుమల్లి తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి... పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయం ను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ ,నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ అభివృద్ధికి మాటలు వేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రత్నప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాబు రావు, జనరల్ సెక్రెటరీ యాదిరెడ్డి, జాయింట్ సెక్రటరీ సివిఆర్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ(స్పోర్ట్, కల్చరల్) రమానాథం, హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు చీఫ్ ప్యాటర్న్ రామకోటేశ్వరరావు మెంబర్లు బాబు రావు, యాదిరెడ్డి, రాజు, హన్మంత రాజు, నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్, దేవేందర్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకోసం నిరంతరం శ్రమిస్తున్న తనకు నామినేటెడ్ పదవి తనకు ఇవ్వాల్సిందిగా కోరిన జిట్టా సునీల్ యాదవ్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న తనకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ నాయకులు జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్ట సునీల్ కుమార్ యాదవ్ సీనియర్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నీ కలిసి 20 సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ లో విద్యార్థి దశ నుంచి మరియు యువజన కాంగ్రెస్ లో పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని సునీల్ యాదవ్ తెలియజేశారు. కావున తనకు రాబోయే రోజుల్లో నామినేటెడ్ పదవి ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా నాయకులకు తన రాజకీయ బయోడేటా ను జిట్టా సునీల్ యాదవ్ అందజేశారు.

# కూకట్పల్లి నియోజకవర్గం ఐయన్టియుసి అధ్యక్షులుగా కర్క నాగరాజు నియామకం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మూసాపేట్ ప్రాంతానికి చెందిన హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కర్క నాగరాజు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు గా నియమించినారు. నియామక పత్రాన్ని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ గురువారం కర్క నాగరాజు కి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గం లో కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పి.జె.ఆర్ ను ఆదర్శనంగా తీసుకుని ముందుకు వెళ్తున్న యువ కార్మిక నాయకులు కర్కనాగరాజు కి పార్టీ తరపున, నా తరపున సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం కర్క నాగరాజు మాట్లాడుతూ నా పై నమ్మకం తో ఐ.యన్.టి.యు.సి కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు గా నియమించిన బండి రమేష్ కి, జాతీయ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డికి, జాతీయ కార్యదర్శి ఆర్. ప్రకాష్ గౌడ్ కి, మేడ్చల్ జిల్లా ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కూన భరత్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.నియోజకవర్గం లో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గం లో ఐ.యన్.టి.యు.సి ని బలోపేతం చేస్తూ అందరి సహకారం తో ప్రభుత్వ పథకాలను ప్రజలకు, కార్మికులకు అందే విదంగా కృషి చేస్తానని నాగరాజు తెలిపారు. మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి,వైస్ చైర్మన్ ప్రకాష్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అనిల్, అరుణ్కుమార్, హెచ్.ఏ.ల్ యూనియన్ నాయకులు సిబ్గ తుల్లాహ్, శ్రీకాంత్, వెంకటపతి,అబ్దుల్ షుకూర్, కృష్ణ, నాగార్జున, బాలరాజ్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి వైన్స్ మార్ట్లో పనిచేస్తున్న ఇద్దరు యువకులు కిడ్నాప్... ?

**● ఇరు వర్గాలపై కేసు నమోదు**

**తెలుగు - వెలుగు/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, మార్చి 06:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చెంగిచెర్ల, ఎస్.కె వైన్ షాపులో పనిచేస్తున్న ఉద్యోగస్తులు కిరణ్ కుమార్, బండారు భాను ప్రకాష్ లు తమ వైన్ షాపులో సుమారు 20 లక్షల రూపాయలు మిస్ యూజ్ చేశారని ఎస్కే వైన్స్ యాజమాన్యం మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..అదేవిధంగా తాము ఎటువంటి తప్పు చేయకుండా మమ్మల్ని కొట్టారని, మాతో బలవంతంగా ప్రామిసరీ నోట్లు, చెక్కులు రాపించుకొని రాత్రంతా తమను ఎటు పోనీయకుండా బంధించారని ఉద్యోగస్తులైన కిరణ్ కుమార్, భాను ప్రకాష్ లు మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..రెండు ఫిర్యాదుల ఆధారంగా అటు ఎస్కే వైన్ షాప్ యాజమాన్యంపై ఇటు ఉద్యోగస్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మేడిపల్లి పోలీసులు.

# ప్రవేట్ స్థలం చూపిస్తూ ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఐదంతస్తుల భవనంపై చర్యలు తీసుకోండి...

**● మేడ్చల్ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ స్థలం చూపిస్తూ ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతూ అక్రమంగా ఐదంతస్తుల భవనాన్ని యదేచ్చగా నిర్మిస్తున్న సదరు నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు గురువారం ఫిర్యాదు చేశారు. బిజెపి సీనియర్ నాయకులు ఆకుల సతీష్, శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో బిజెపి నేతలు అరుణ్ రావు, మాధవరావు, విశాల్ సాగర్ తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఫిర్యాదులో బాలనగర్ మండల పరిధిలోని శంసిగూడ ఎల్లమ్మ బండలో సర్వే నంబరు 57 ప్రభుత్వ భూమిని అక్రమించుకొని 737 స్క్వైర్ మీటర్స్ అనగా 300 చదరపు గజాలలోసర్వే నెంబర్ 32 చూపిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అనుమతులు తీసుకొని ప్రభుత్వ స్థలంలో నిర్మాణము చేపడుతున్నారని పేర్కొన్నారు. శంషిగూడ ప్రభుత్వ పాఠశాల వెనకాల హై టెన్షన్కు ఆనుకొని బహిరంగంగా జరుగుతున్న అక్రమ నిర్మాణంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిహెచ్ఎంసి అధికారులకు మరియు అడిషనల్ కలెక్టర్ కు ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందనీ వారు తెలియజేశారు. సర్వే నెంబర్ 32, షంషిగూడ గ్రామం, కూకట్పల్లి సర్కిల్ నందు 737 స్క్వైర్ మీటర్ స్లో ఐదంతస్తుల రెసిడెన్షియల్ నిర్మాణం కోసం జిహెచ్ఎంసీ నుంచి అనుమతులు (006663/GHMC/3186/KPL2/2024) అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కానీ మున్సిపల్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా సహకరించడం పలు సందేహాలకి ఆస్కారం కలుగుతోందని,గత ఆరు నెలలుగా అక్రమ నిర్మాణం జరుగుతున్న రెవెన్యూ అధికారులు వారికి అనుకూలంగా రెవెన్యూ స్కెచ్ ప్లాన్ అయిన ఇచ్చి ఉండాలి, లేదంటే అనుమతులు ప్రైవేట్ భూముల్లో తీసుకొని ప్రభుత్వ భూములు నిర్మాణం జరుగుతుందంటే మున్సిపల్ రెవెన్యూ అధికారులు సహకరించడం వల్లనే ఇది సాధ్యమవుతుంద నీ ఆరోపించారు. తక్షణమే రెవెన్యూ మున్సిపల్ అధికారులు నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించి అవసరమైతే జాయింట్ సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి అక్రమ నిర్మాణ అనుమతులు రద్దు చేయడం కాకుండా ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి మరియు ప్రభుత్వ భూమి అక్రమించుకుని అక్రమా అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణము చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**● ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి మార్చి 06:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాంతాండ ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారము రోజున స్వయం పరిపాలన దినోత్సవమును ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ ఎమ్ గా హిరాలాల్ పిఇటి గా అఖిలేష్,ఉపాధ్యాయురాలుగా అక్షిత, శైలజ, అర్చన, జీవా, త్రిష, వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా విశ్వనాథ్, శివకుమార్, గౌతమ్ కృష్ణ, విజయ్ సింగ్, గణేష్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తదనంతరం విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి బహుమతులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వారు నాగూర్ కాంప్లెక్స్ సిఆర్పి జాదవ్ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సరస్వతి,మౌనిక టీచర్, సతీష్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు మధ్యాహ్న భోజన కార్మికులు, హునాబాయి, మాలిబాయి,స్కావేంజర్ శంకర్ తదితరులు ఉన్నారు.

# ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి




**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు అంశం ఒక ప్రహసనంగా మారి రైతులు నానా ఇబ్బందులు పడాల్సి వచ్చేదని సిఎంఆర్ క్రింద కొనుగోలు చేసిన ధాన్యానికి 6 నుండి 8 మాసాల వరకు రైతులకు డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ చొరవ తీసుకుని నాటి ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్ల బకాయిలను రెండు దఫాలుగా చెల్లించడం హర్షణీయమన్నారు. ఇక్కడ అనేకమంది పెద్దలు చెప్పినట్లుగా ధాన్యానికి గిట్టుబాటు ధర పెంచాల్సి ఉందని సభ దృష్టికి ఎమ్మెల్యే నల్లమిల్లి తీసుకెళ్ళారు. ధాన్యం కొనుగోలులో విధించిన జిల్లాల పరిధిలో కొంత వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉందని ఉదాహరణకు అనపర్తి నియోజకవర్గంలోని పెదపూడి మండలం కాకినాడలో ఉంది కానీ ఆ మండల రైతాంగానికి కాకినాడ జిల్లా రైస్ మిల్లులు చాలా దూరంలో ఉన్నాయని ఆ రైతాంగానికి బిక్కవోలు మండలం రైస్ మిల్లులు చాలా దగ్గరగా ఉంటాయని సభలో తెలిపారు. జిల్లా పరిధి వెసులుబాటు ఇచ్చి వారికి బిక్కవోలులో అమ్ముకునే అవకాశం కల్పిస్తే ఆ రైతులకు సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ విషయాన్ని నేను గతంలోనే మంత్రి దృష్టికి తీసుకువెళ్ళినా ఆచరణ సాధ్యం కాలేదని వెల్లడించారు. రైతుల సౌకర్యం దృష్ట్యా, ప్రయోజనాల దృష్ట్యా జిల్లా పరిధిలో కాకుండా రైతులకు ఎక్కడ అమ్ముకోవడానికి సౌకర్యం ఉంటుందో దానికి వెసులుబాటు కల్పించమని సభ ద్వారా మంత్రికి విన్నవించుకుంటున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా భీమా చెక్ అందజేత..

**- ఈడి శ్రీనివాసరెడ్డి, ఏజీఎం అట్లా సురేష్, ఆర్ ఎం చందా సతీష్ - కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ గుర్రం శివకుమార్**



**సుల్తానాబాద్, మర్చి 6 (తెలుగు - వెలుగు):** సుల్తానాబాద్ మండలం బొంతకుంట పల్లి కి చెందిన జూపల్లి లింగరావు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లో 4 సంవత్సరాల క్రితం పోల్సని సంపత్ రావు ఆధ్వర్యంలో 62వేల ప్రీమియం చెల్లించగ, ఇటీవల కాలం లో దురదృష్టవషత్తు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. 4 ఇంస్టాల్మెంట్స్ కట్టినందున క్లెయిమ్ అమౌంట్ కింద 6 లక్షల72 వేల రూపాయల భీమా చెక్ న నామిని అయినా వారి సతిమని జూపల్లి వసంత కి ఈ రోజు అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ఎక్సక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరుగుతుంది. శ్రీరామ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్, సేల్స్ ఆఫీసర్స్ అయినా గుజ్జు బుచ్చరావు, ఎంపీపీ బాలాజీ రావు, పోల్సని సంపత్ రావు, మినుపల సాగర్ రావు, బండారి సూర్య,దాసరి అనిల్, సూర్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు ఎగ్జిక్యూటివ్స్ పిట్టల శివకుమార్, హరీష్లు పాల్గొన్నారు.

# దన్గర్వాడీ విద్యార్థిని పరామర్శించిన కలెక్టర్...



**కరీంనగర్ టౌన్, మర్చి 6 (తెలుగు - వెలుగు):** నగరంలోని మంకమ్మతోట డివిజన్ లోని దన్గర్వాడీ ప్రభుత్వ పాఠశాలలో కోతి వస్తుందన్న భయంతో మొదటి అంతస్తు నుంచి దూకిన బాలుడిని కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరామర్శించారు. కలెక్టర్ బాలుడిపై ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన చికిత్స ఇప్పిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రఘువర్ధన్తో మాట్లాడారు. భయం వీడాలని, బాగా చదువుకోవాలని సూచించారు. కొద్ది రోజుల క్రితం విద్యార్థి రఘువర్ధన్ పాఠశాలలో ఉండగా కోతి రావడంతో మొదటి అంతస్తు నుంచి దూకాడు.

# ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్




**జగిత్యాల, మర్చి 6 (తెలుగు - వెలుగు):** ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు మరియు అదనపు కలెక్టర్ బి.ఎస్ లత కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ పులి.మధు సుధన్ గౌడ్, ఎమ్మార్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**టెక్మాల్, మర్చి 6 (తెలుగు - వెలుగు):** మెదక్ జిల్లా టేక్మాల్లోని కాదులూరు గ్రామంలో నూతనంగా గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం శోభయానంగా జరిగింది. ఉదయం నుంచే రుత్వికులు యజ్ఞశాలలు హోమాలు. పలు పూజా కార్యక్రమాలు నిర్వహించి పండితులు గంగమ్మ విగ్రహ మరియు గజ స్థంభం ప్రతిష్టాపన చేశారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం చేశారు. గ్రామ పెద్దలు ప్రజలు యువకులు ముదిరాజ్ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుబేదార్ మాన్ కిషన్, సుధాకర్ సార్, మాజీ సర్పంచ్ పాపయ్య, విటల్ గౌడ్, సర్పని లక్ష్మణ్, లు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# గంటలోపు బాధితురాలికి న్యాయం చేసిన పత్తికొండ సిఐ



**పత్తికొండ రూరల్ మార్చి 06(తెలుగు – వెలుగు):** పెళ్లి చూసుకొని తిరుగు ప్రయాణం అవుతూ ఆటోలో బ్యాగు మర్చిపోయి అందులో ఉన్న నగదు బంగారం పోయిందని ఫిర్యాదు చేసిన బాధితురాలికి పతికొండ సిఐ జయన్న గంటలోపు వెతికించి బాధితులకు పోగొట్టుకున్న వస్తువులను అందజేశారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక హెూస్పేట్ కు చెందిన పకీరమ్మ అనే మహిళ పత్తికొండ మండలం కొత్తపల్లి గ్రామంలో జరిగిన ఓ వివాహానికి హాజరయ్యారు. వివాహం అనంతరం ఆమె ఆటో ఎక్కి పత్తికొండకు చేరుకున్నారు. పత్తికొండలో ఆటోలో ఉన్న బ్యాగు మర్చిపోయారు. అందులో బంగారు ఉందని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సీఐ జయన్న సిసి ఫుటేజ్ ఆధారంగా ఆటోను గుర్తించారు. ఆటో మార్కెట్ యార్డ్ వద్ద వెళ్తున్నట్లు గ్రహించి అక్కడికి వెళ్లి ఆటోలో ఉన్న బ్యాగ్ స్వాధీనం చేసుకున్నారు. బ్యాగు దొరికిన విషయాన్ని బాధితురాలికి తెలిపి స్టేషన్కు పిలిపించి అందులో ఉన్న వస్తువులను బ్యాగును మహిళలు అందజేశారు. పోలీసులు ఇంత త్వరగా తన బ్యాగు వెతికిపెట్టి అందులో విలువైన వస్తువులను అందజేయడం పట్ల మహిళా పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా చర్యలు చేపట్టాం

**● జిల్లాలో 69 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు మార్చి 06(తెలుగు – వెలుగు):** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గురువారం ఉదయం స్థానిక ఉస్మానియా కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 1వ తేది శనివారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 69 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో 45,325 (మొదటి సంవత్సరం 23,098, రెండవ సంవత్సరం 22,227) మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళల విజయాలను గుర్తించుకోవడం ఎంతో ఆవశ్యం



**కర్నూలు మార్చి 06(తెలుగు – వెలుగు):** మహిళలు చేస్తున్న కృషి వారి విజయాలను గుర్తు చేసుకోవడం ఎంతో అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి అన్నారు. గురువారం గౌరవ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి స్థానిక సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కాలేజీ బి.క్యాంపు,కర్నూలు నందు మహిళా దినోత్సవం సందర్బంగా ర్యాలీ నిర్వహించారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లడుతు మహిళలు సాధించిన విజయాలకు గుర్తుగా మార్చి 8 న ప్రపంచ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు .సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ ర్యాలీ లో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద వృత్తిలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి

**పత్తికొండ మార్చి 06(తెలుగు – వెలుగు):**న్యాయవాదిగా కొత్తగా చేరిన వారు న్యాయవాదృతిని, న్యాయశాఖలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి ఇన్చార్జి జడ్జి రాహుల్ అంబేద్కర్ అన్నారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ న్యాయవాదుల సంఘం భవనంలో ఎడవలి సుధాకర్ న్యాయవాదిగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి రాహుల్ అంబేద్కర్ మాట్లాడుతూ నేటి కాలంలో న్యాయ శాఖలో అనేక ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని, ఏపీపీగా, జడ్జిలుగా వచ్చిన అవకాశాలను జూనియర్లు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కొలువు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# ఏటీఎం దొంగతనంకు పాల్పడిన 4 గురు నిందితులు అరెస్ట్

**● ఉత్తరాది రాష్ట్రాల్లో ఏటీఎం దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా ● ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం దొంగతనానికి ప్రయత్నం చేసిన నిందితులు ● ఈ కేసును చేధించిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించి, రివార్డులు అందజేసిన జిల్లా ఎస్పీ**






**కర్నూలు మార్చి 06(తెలుగు – వెలుగు):** కర్నూలు శివారు ఉలిందకొండ గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎం దొంగతనంకు పాల్పడిన 4 గురు నిందితులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. గురువారం అరెస్టు అయిన ముద్దాయిల వివరాల వెల్లడించారు. ముద్దాయిలు హర్యానా రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించామన్నారు. వారిలో షాహీద్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, జంసాద్ ఖాన్, షావ్కర్ ఖాన్ లనుజిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు. వారిని పట్టుకొని వారిపైబిఎన్ఎస్ దోపిడి సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు చేపట్టి శాస్త్రీయ ఉపకరణాల ద్వారా టోయింగ్ వాహనమును దొంగలు దొంగిలించినప్పుడు మరియు ఏటీఎం ల దగ్గర సీసీటీవీ ఫుటేజీలను ఇంకా నేరస్తుల యొక్క కదలికలను గుర్తించడం జరిగింది అన్నారు.డ్రైవరుగా ఉన్న వ్యక్తి షావు ఖార్ ఖాన్ తండ్రి పేరు జంషెద్ ఖాన్, షాహిద్ ఖాన్వీరందరిది హర్యానా రాష్ట్రం లోని నూహ్ మేవత్ జిల్లా లోని రాయిపురి గ్రామానికి చెందినవారుగా, మరియు సున్నీ ఇమ్రాన్ ఖాన్ ది మమ్ములక గ్రామము, పాల్వాల్ జిల్లా, హరియాణ రాష్ట్రం అని గుర్తించడమైనది అని తెలిపారు.టోయింగ్ వాహనము పైన లభించిన ఆధారాల ద్వారా షాహిద్ ఖాన్ ముఖ్య నేరస్థుడిగా నిర్ధారించుకోవడం జరిగింది అని తెలిపారు. కర్నూల్ 4వ టౌన్ పిఎస్ లో టోయింగ్ వాహనము దొంగిలించిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది అన్నారు.ముద్దాయిల కోసం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ ఆధ్వర్యంలో, కర్నూల్ రూరల్ సీఐ, కర్నూల్ మూడవ పట్టణ సీఐ, ఉల్లిందకొండ ఎస్సై, ఓర్వకల్ ఎస్సై లను నాలుగు బృందాలుగా నియమించి గాలింపు చర్యలను చేపట్టడం జరిగింది అని తెలిపారు.తదుపరి రాబడిన సమాచారం మేరకు రూరల్ సీఐ.చంద్రబాబు నాయుడు, వారి సిబ్బందితో కలిసి పై తెలిపిన ముద్దాయిలను ఉదయం 6.30 గంటలకు పై కేసులలో చెట్లమల్లాపురం గ్రామము సమీపం లోని ఎన్ హెచ్-44 ప్రక్కన గల సమర్థల రాజస్థాన్ దాబా దగ్గర అరెస్ట్ చేసినట్లు తెలిపారు.వారి వద్ద నుండి ఒక గ్యాస్ కట్టర్, చిన్న గ్యాస్ సిలిండర్, రెండు కత్తులు, తాళాలు తెరవడానికి ఉపయోగించిన దొంగ తాళాలు, మాస్క్ లు,గ్లౌజ్ లు, రెండు స్ప్రే టిన్నులు, కూలింగ్ అద్దాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని విచారించగా, వారు చిన్నటేకూరు బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎం దోపిడి కేసును, నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాక్సిస్ బ్యాంక్ ఎటిఎంలో ఫిబ్రవరి 23వ తేదీ తెల్లవారుజామున దొంగతనానికి ప్రయత్నించగా ఆలారమ్ మోగడంతో పారిపోయినట్లు, మరియు దోపిడి చేయడం కోసం టోయింగ్ వాహ నాన్ని దొంగలించినామని ఒప్పుకున్నారన్నారు. తదుపరి విచారణలో వారు హరియాణ, పంజాబ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాష్ట్రాలలో నేరాలు చేసినట్లుగా అంగీకరించారని తెలిపారు. షాహిద్ ఖాన్ 26 ఏటీఎం దొంగతనాలు, ఇమ్రాన్ ఖాన్ 15 ఏటీఎం దొంగతనాలు చేసినట్లు అంగీకరించారన్నారు. మిగిలిన ఇద్దరు నేరస్థుల గురించి విచారణ జరుగుతుంది అని తెలిపారు. అరెస్ట్ సమాచారం అన్నీ రాష్ట్రాలకు పంపించామన్నారు. అలాగే ముద్దాయిలను కోర్టు ముందు హాజరు పెట్టామని తెలిపారు. జిల్లాలో సంచలనం రేకెత్తించిన ఏటీఎం మిషన్ల దోపిడి కేసులను సత్వరం ఛేదించిన కర్నూల్ సబ్ డివిజన్ ఎస్.పి, జె. బాబు ప్రసాద్ ని మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించినారు. అలాగే దర్యాప్తులో పాల్గొన్న కర్నూల్ రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, కర్నూల్ మూడవ పట్టణ సిఐ శేషయ్య,దేవనకొండ సిఐ వంశీధర్,సైబర్ సిఐ వేణుగోపాల్,వారి సిబ్బంది, ఉల్లిందకొండ ఎస్సై ధనుంజయ, ఓర్వకల్ ఎస్సై సునీల్ మరియు వారి సిబ్బంది అందరికీ జిల్లా ఎస్పీ నగదు రివార్డులు అందజేశారు.

# ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి: ఏఐటీయుసి డిమాండ్




**దేవనకొండ మార్చి 06(తెలుగు – వెలుగు):** కర్నూలు డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప డిమాండ్.కర్నూలు ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. మునెప్ప, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.దస్తగిరమ్మ,జిల్లా కార్యదర్శి డి.రమీజాబి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి. రాధ లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గురువారం కర్నూలు డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం.నరసరావు అధ్యక్షతన భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆశా వర్కర్స్ ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలన్నారు. అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు ఆశా వర్కర్లకు కల్పించాలన్నారు. 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నిటీ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులు, నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. డిఎం అండ్ హెచ్ఓ సంతకంతో కూడిన గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. యాప్ లలో సమాచారాన్ని అప్లోడ్ చేయడానికి కనీసం 5జి ఫోన్లు ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి పని భారం తగ్గించాలన్నారు. ఏ.ఎన్.ఎం,జి.ఎన్.ఎమ్ పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఉద్యోగ సర్వీసును అప్రెంటిస్ గా పరిగణించి ఏఎన్ఎం గా పదోన్నతి కల్పించాలన్నారు. రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, నెలకు పెన్షన్ 10 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఆశా కార్యకర్త డ్యూటీలో మరణిస్తే ఎక్స్గ్రేషియా 5 లక్షలు చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, మరణించిన ఆశాల దహన సంస్కారాలు ఖర్చులకు గాను 20 వేలు ఇవ్వాలన్నారు. ఆశాలకు ప్రమాద బీమా 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న లెప్రసీ, టీబి, కరోనా అలవెన్స్ బకాయిలు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించరాదని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలపై రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్,ఏఐటీయూసీ జిల్లా నాయకులు కృష్ణమూర్తి, బతకన్న, ఆశ యూనియన్ నాయకులు తులసమ్మ, నాగలక్ష్మి, రాధిక,రాధ,అరుణ, సువర్ణ, నాగలక్ష్మి, హైమావతి, సుజాత, కృష్ణవేణి, విజయలక్ష్మి, రాజమ్మ, కాంతమ్మ, జైనబీ, లక్ష్మీ ప్రసన్న, అనసూయ, సరోజ, అరుణ, జ్యోతి,మీనా, వరలక్ష్మీ,రామక్క,శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మేనేజ్మెంట్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**రాయచోటి బ్యూరో మార్చి 06(తెలుగు – వెలుగు):** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, జేఎన్టీయూ యూనివర్సిటీ విడుదల చేసిన మేనేజ్మెంట్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ యూనివర్సిటీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మేనేజ్మెంట్ విభాగంలో బి. అమృత 85.5% తో మొదటి ర్యాంకు , ఎస్ షాహీన్ , ఎస్ . రుమానా , ఎస్. కౌసర్ , ఎస్. నందిని 83.37% తో రెండవ ర్యాంకు ఎస్. అతిఫా బేగం 83.25% తో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. కళాశాల యందు అమలుపరుస్తున్న అకాడమిక్ , కమ్యూనికేషన్ స్కిల్స్, ప్లేస్మెంట్ ట్రైనింగ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, వర్క్ షాప్స్ సెమినార్స్ వంటి అంశాలను ప్రామాణికంగా చేసుకొని యు.జి.సి సంస్థ నుండి నాక్ బి ప్లస్ గ్రేడ్ గుర్తింపు రావడం గర్వకారణం అని వివరిస్తూ యు జి సి అటానమస్ ప్రక్రియను వేగవంతం చేశామని తద్వారా ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాలు విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు.ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , మేనేజ్మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి



**ప్రొద్దుటూరు 06(తెలుగు - వెలుగు):** ఈ నెల 14వ తేదీన కాకినాడ జిల్లా పరిధిలోని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యేగా పట్టం కట్టిన పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవానికి ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో జనసైనికులు ఆవిర్భవ సభకు చేరుకొని విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక శ్రీనివాసనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ సభకు సంబంధించిన పోస్టర్లను వారు నియోజకవర్గ జనసేన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద పండుగలా జరుపుకునే కార్యక్రమం ఈ జనసేన పార్టీ ఆవిర్భావ సభ అని, ఇందుకు కేంద్ర స్థాయిలో మన పార్టీ బలాన్ని జనసేన నాయకుల సత్తా చాటి చెప్పే విధంగా పనిచేయాలని జనసేన నాయకులుకు పిలుపునిచ్చారు. అదేవిధంగా జనసేన పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పిస్తారని, పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఏటువంటి ఇబ్బందులు పడకుండా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి వెళ్లే ప్రతి జన సైనికుడికి కూడా సంబంధిత సదుపాయాలను ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎక్కువ, తక్కువ అనే మాటలు మాట్లాడారని, అలా మాట్లాడే ముందు ఆయన గతం గుర్తు చేసుకోవాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మతిస్థిమితం సరిగ్గా లేదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైజాగ్ వాల్తేరు లోని హాస్పిటల్ లో మంచి మనస్సుతో జగన్ కు చికిత్స చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప నగర జనసేన నాయకులు రమణ, రంజిత్, రమణయ్య, ప్రొద్దుటూరు పిఓసి పత్తి శివకళ్యాణ్, ప్రొద్దుటూరు జన సైనికులు జిలానీ బాష, మాదాసు మురళీ, సుంకర మురళీ, సంజీవ్, షోయబ్, రామారావు, మధు రాయల్, రంగ, సిద్ధిఖ్, సహదేవ్, లక్ష్మణ్, ప్రసాద్ రామాజీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మహిళలు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలి:

**డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ**



**కర్నూలు మార్చి 06(తెలుగు - వెలుగు):** సమాజంలోని మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలని డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించకుని గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం మైదానం లో "మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఏపీ జెఎసి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళా క్రీడలను జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సమాజంలోని మహిళలందరూ అన్ని రంగాలలో రాణించాలని ఇప్పటికే మహిళలు ఉత్సాహంగా అన్ని రంగాలలో పనులు చేస్తూ వారి ప్రతిభను చూపుతున్నారన్నారు. మహిళలు మానసిక ఉల్లాసానికి ఉత్సాహానికి క్రీడల్లో పాల్గొని వారి ప్రతిభను కనపరచాలన్నారు. శనివారం ఘనంగా నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పునస్కరించుకొని కలెక్టర్ ఆవరణంలోని సునయన వెనుక భాగమున ఉన్న మైదానంలో "మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఏపీ జెఎసి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్రీడలలోకలెక్టరేట్ లోని వివిధ శాఖలలో విధులు నిర్వహించే దాదాపు 150 మంది మహిళలు టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, షటిల్, త్రో బాల్, టగ్ ఆఫ్ ఫర్, షాట్ పుట్, షటిల్ తదితర క్రీడల్లో పాల్గొన్నారు ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వజన ప్రభుత్వ వైద్యశాల ఏవో సింధు సుబ్రహ్మణ్యం,"మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ యాని ప్రతాప్, ప్రెసిడెంట్ దీప, ఏపీ జెఎసి అమరావతి ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ శ్రీమతి సహేరాబాను, జనరల్ సెక్రెటరీ సి పద్మావతి, ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సరస్వతి,కలెక్టరేట్ లోని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యం అందరి బాధ్యత: ప్రజా సంఘాల నేతలు

**రాయచోటి బ్యూరో మార్చి 06(తెలుగు - వెలుగు):** మనిషి కి మతం వ్యక్తిగతం అని అన్ని మతాలకన్నా మానవత్వం గొప్పదని,మతసామరస్యం తో మెలగడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజాసంఘాల నేతలు గురువారం స్థానిక అంబేద్కర్ చిత్రపటం దగ్గర శాంతి సంఘీభావం తెలుపుతూ నినదించారు. ఈ సందర్బంగా దండోరా జాతీయ నాయకులు యస్. రామాంజనేయులు, వడ్డెర విద్యా వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె. మారుతీ, హమానత్ సేవా సొసైటీ నాయకులు అతావుల్లా, సహారా సొసైటీ నాయకులు ఆఫ్తాబ్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు జనసేన నాయకులు నాగేంద్ర, పఠాన్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ రైతు సంఘం నాయకులు బసిరెడ్డి, సీఐటీయూ నాయకులు సాయి, రెడ్డెయ్య లు మాట్లాడుతూ అనేక కులమతాలకు నిలయమయిన భారత్ దేశం భిన్నత్వం లో ఏకత్వం గల గొప్ప దేశమని ప్రపంచదేశాలు కొనియాడుతున్నారంటే కారణం భారతీయుల డి యన్ ఏ లోనే సంస్కృతి, సత్ ప్రవర్తన వారి సంప్రదాయాలు, స్వాతంత్ర పోరాటం భారతీయుల ఐక్యత కు నిదర్శనం అన్నారు.శాస్త్ర సాంకేతిక రంగం వేగంగా దూసుకెలుతూ అభివృద్ధిలో ఇతర దేశాలతో పోటీపడుతుంటే కొందరి చర్యల వలన దేశ ప్రగతి కి నష్టం అన్నారు. రాయచోటి లో అల్లర్లు జరగడం దురదృష్టకరమన్నారు.రాయచోటి లో 16 వ శతాబ్దం నుండి హిందూ, ముస్లిం లకు గొడవలు లేవన్నారు. నేడు పండగలు పోలీస్ ల పహారా లో జరుపుకునే దుస్థితికి వచ్చామన్నారు పరమత సహనం పేరుతో మతసామరస్యానికి ప్రజాసంఘాలు కృషి చేస్తాయని తెలిపారు.



# విధి నిర్వహణలో ప్రజలకు మంచి సేవలందించి పోలీసు గౌరవం పెంపొందించాలి: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు మార్చి 06(తెలుగు - వెలుగు):** కొత్తగా విధులు చేపట్టే పోలీసులు పోలీసుస్టేషన్ లకు వచ్చే భాదితుల పట్ల మర్యాదపూర్వకంగా సున్నితంగా వ్యవహారించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు.ఇటీవల అనంతపురం జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ ఎస్సైలలో 8 మందిని కర్నూలు జిల్లాకు కేటాయించారు. శిక్షణ పూర్తి పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ ఎస్సైలు గురువారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రొబేషనరీ ఎస్సైలకు ఎస్పీ అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా సేవలు అందించి పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలి అన్నారు. ఇందులో 8 మంది సివిల్ ఎస్సైలలో 7 మంది పురుషులు, ఒక మహిళ ఉన్నారు. ప్రొబేషనరీ ఎస్సైలను గ్రేహౌండ్స్ మరియు బెటాలియన్, సమస్యాత్మక ప్రాంతాలలో కొన్ని నెలలపాటు విధులకు కేటాయించనున్నారు.

# రాయచోటి పట్టణంలో బయట వ్యక్తుల ద్వారానే అవాంఛనీయ ఘటనలు

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా



**రాయచోటి బ్యూరో మార్చి 06(తెలుగు - వెలుగు):** రాయచోటి పట్టణంలో ఇక్కడ స్థానికంగా ఉన్న హిందూ ముస్లిం సహోదరులు అందరూ బాగా కలిసిమెలిసి ఉన్నామని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు గురువారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవాలు పారమండపం వద్దకు రాగానే చుట్టుపక్కల నివాసమున్న ముస్లిం సోదరులందరూ వారిని ఎంతో సోదర భావంతోగౌరవించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు షౌకత్ మరియు వారి అన్నదమ్ములు చుట్టుపక్కల ఉన్న ముస్లిం సోదరులు ఎన్నో సంవత్సరాల నుండి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు జరిగిన ఘటనలో గమనిస్తే పల్లకి వెనక భాగం నుండి రాయచోటి వాసులు కాకుండా ఇతరులు వచ్చి ఈ ఘటనకు దారి తీసిన కారణాలు స్పష్టంగా కనబడుతున్నాయి కావున ఎస్పీ వీటిపై లోతుగా విచారించి చర్యలు తీసుకోవాలని తెలిపారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి తండ్రి మాజీ శాసనసభ్యులు నాగిరెడ్డి ముస్లింల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటూ ముస్లిం లకు ఎంతో సన్నిహితంగా ఉండేవారని తెలిపారు కొన్ని రోజుల ముందు జరిగిన ఘటనలో కూడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎవరిపై కూడా కేసులు పెట్టకుండా ఎంతో కృషి చేశారని తెలిపారు అప్పట్లో కూడా మతసామరస్యం కొరకు ఇరు వర్గాలతో చర్చించి రాయచోటి ప్రశాంతంగా ఉండాలని కోరారు ఇప్పుడు జరిగిన ఘటనలో కూడా ఎస్పీ కి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇరువర్గాలపై కేసులు పెట్టవద్దని ఎంతో కృషి చేశారని తెలిపారు రాయచోటి ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మంత్రిగా ఎంతో ప్రేమతో రాయచోటిలో ముస్లింలు ఎక్కువగా ఉన్నారు వారి కొరకు ప్రత్యేకంగా షాది ఖానా కావాలి ప్రస్తుత షాది ఖానా లో వసతులు లేవు అని అనేక వసతులతో నూతన షాదీఖానాలను నిర్మించాలని ఒకటిన్నర ఎకరా స్థలము కూడా షాదీ ఖానా కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు అలాగే ఖాబ్రాస్తాన్ స్థలం కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు నూతన మసీదులకు ప్రహరీ గోడలకు మరియు నూతన మసీదుల ఇమామ్ మోజోన్ల వేతనాల గురించి ఆ మసీదుల పేర్లనువాఖఫ్ సీఈఓ కి కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు ఇలా ముస్లింలపై ఎంతో చిత్తశుద్ధితో రాయచోటిలో ముస్లింలను అభివృద్ధి చేయాలా అని ఆయన ముందుచూపుతో వెళ్తుంటే ఆయనపై కొంతమంది ఓర్వలేక సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి అని గాజుల ఖాదర్ భాషా హితువు పలికారు మా ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కూడా బంగ్లా కూడలిలో ప్రసంగిస్తున్న సమయంలో అజా వినిపించిన వెంటనే ప్రసంగం ఆపివేయడం జరిగింది అని చెప్పారు మరియు తానా దగ్గరికి వచ్చేటప్పుడు కూడా పార్టీ పాటలు పెట్టకుండా ముస్లిం మనోభావాలను గౌరవించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ అంటే సెక్యులరిజం పార్టీ తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించడని రాయచోటి పట్టణంలో కూడా అనాదిగా వస్తున్న ఒక సాంప్రదాయము టానా వద్ద జామియా మసీదు మరియు చూనా మసీదు ఈ మసీదులకు దూరం కేవలం నూరి మీటర్లు మాత్రమే ఇక్కడ ఎప్పటినుండి వస్తున్న ఆచారం ప్రకారంగా ముస్లిం మనోభావాలు దెబ్బతీయకుండా హిందూ సహోదరులు కూడా ఎటువంటి శబ్దాలు లేకుండా పల్లకిలను తీసుకో ని వెళ్తూ ముస్లింలను గౌరవిస్తూ వచ్చారు ఎన్నో సంవత్సరాల క్రితం మౌఖికంగా పెద్దలు కూర్చుని జరుపుకున్న ఒప్పందం ఇది అప్పటినుండి కూడా ఒకరికొకరు ఎంతో ప్రేమతో రాయచోటిలో హిందూ ముస్లిం భాయి భాయి అని మెలుగుతున్నాము కొన్ని కుట్రలు రాయచోటిలో అల్లర్లు సృష్టించాలని బయట నుండి వచ్చే వ్యక్తులు పాల్పడుతున్నారు వారిపై గట్టిగా నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ఎస్పీ కి కోరారు అనంతరం జామియా మసీద్ కమిటీ సభ్యులు మైనార్టీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండిమహబూబ్ బాషా మాట్లాడుతూ ...మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముస్లింలను ఎంతో గౌరవిస్తున్నారని రాయచోటి లో జరిగిన ఇస్తిమా అనేక ఏర్పాట్లు చేయించి ఇస్తిమా జరుపుకునేందుకు ఉత్తర్వులు కూడా ఇప్పించారని తెలిపారు ఇరువర్గాల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారిలో కొంతమంది చదువుకునే పిల్లలు కూడా ఉన్నారని వారి భవిష్యత్తు నాశనం అవుతుందని ఎవరో చేసిన నేరానికి పిల్లలు బలి అవుతున్నారని ఎస్పీ గారు ఆలోచించాలని విన్నవించారుఈ సమావేశంలో జమాయిత్ ఏ ఉల్మాయే హింద్ కమిటీ సభ్యులు రహమతుల్లా యూసుఫ్ రోఫా హైదర్ తదితరులు పాల్గొన్నారు

# గోకారమయ్య ఉరుసు మహోత్సవం సంబరాలు అంబరాలంటాయి



**దేవనకొండ మార్చి 06(తెలుగు - వెలుగు):** ఆలూరు నియోజకవర్గం లోని దేవనకొండ మండలం లోని వెలమకూరు గ్రామంలో గోకారమయ్య ఉరుసు అంగరంగ వైభవంగా, భక్తుల నడుమ సంబరాలు అంబరాలంటాయి. గోకారమయ్య ఉరుసు కొలిచిన వారికి కొంగుబంగారం భక్తులకు కొలిచేవారికి ఆ గోకరమైన భక్తులకు వరం ఇచ్చేవాడని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న జూటూరు మారయ్య

**ఆలూరు మార్చి 06(తెలుగు - వెలుగు):** ఆలూరు చిప్పగిరి మండలం గరిడగుండా మంగమ్మవ్వ దేవాలయంలో దౌలతాపురం గ్రామానికి చెందిన గోవిందరాజులు కుమార్తె వివాహానికి హాజరైన డేగల పాడు జూటూరు మారయ్య కేఎం లాల్ స్వామి జూటూరు ధనంజయ ,సాకే బండ్ సర్పంచ్ఓబుళపతి, జూటూరు ఆంజనేయులు పాల్గొన్నారు

# సేల్స్ మార్కెటింగ్ పై అవగాహన సదస్సు



**పులివెందుల మార్చి 06(తెలుగు - వెలుగు):** పులివెందుల శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల నందు గురువారం హిందుస్థాన్ కోకో కోలా బేవరేజెస్ సంస్థలు సంయుక్తంగా విద్యార్థి విద్యార్థినులకు సేల్స్ %డ% మార్కెటింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ ఎ నారాయణరెడ్డి మాట్లాడుతూ వృత్తి విద్యకు సంబంధించిన విద్యార్థులకు ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం వలన విద్యార్థుల ఆలోచనలను, ప్రవృత్తులను, నైపుణ్యాలను మెరుగు పరచవచ్చు అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కెటింగ్ స్కిల్స్ గురించి ప్రాజెక్టు మేనేజర్ ఖలీల్ భాషా విద్యార్థులకు చాలా చక్కగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో టీ కేశవ మరియు డైరెక్టర్లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా ఎస్.వి సతీష్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**- అభిమానుల శుభాకాంక్షల వెల్లువ.**



**వేంపల్లి మార్చి 06(తెలుగు - వెలుగు):** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి వెంకట సతీష్ కుమార్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు ఘనంగా నిర్వహించారు. వేంపల్లి పట్టణ పరిధిలోని స్థానిక సతీష్ రెడ్డి నివాసం వద్ద గురువారం ఉదయం భారీ కేకు కటింగ్ చేసి అభిమానుల మధ్యన ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా..అల్ ఇండియా కౌన్సిల్ అఫ్ హ్యూమన్ రైట్స్ స్టేట్ యూత్ లీడర్ ముద్ది అశోక్ కుమార్,బహుజన సంక్షేమ సంగం చక్రాయపేట మండల అధ్యక్షులు పాలెం నవీన్ కుమార్,సహాయ కార్యదర్శి అమూరి సాయి కుమార్ మరియు సురేష్ కుమార్,జయచంద్ర లు కలిసి ఆయనకు మర్యాదపూర్వకంగా దృశ్యాలువా, పూలు మాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ సీఎంపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు

**కూకట్పల్లి 06(తెలుగు - వెలుగు):** ముఖ్యమంత్రి ఫోటోలు మార్ఫింగ్ చేసి వివిధ సోషల్ మాధ్యమాలు ద్వారా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న బి ఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ అనుచరుడు చాంద్ పాషా అనే వ్యక్తి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది గా కెపిహెచ్బి సిఐ రాజశేఖర్ రెడ్డి కి కంప్లైంట్ ఇచ్చిన కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాపరెడ్డి, బి సంజీవ్ రావు, తూము వినయ్ కుమార్, ఓబీసీ సెల్ చైర్మన్ మేకల మైఖేల్ , దేవ సాయం రవి , కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, పిడికేటి గోపాల్ చౌదరి, గిరినాయుడు ,బచ్చుమల్లి తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పిహెచ్ సి నిర్మాణం కోసం స్థలం పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**దేవనకొండ మార్చి 06(తెలుగు - వెలుగు):** దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో కొత్తగా నిర్మించనున్న పిహెచ్సి కేంద్రం కోసం రెవెన్యూ అధికారులు స్థలం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ నవ్య, పత్తికొండ ఆర్ డి ఓ భరత్ నాయక్ గురువారం దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పొలం పరిశీలించి త్వరగా నిర్మాణాలు చేపడతామని అధికారులు సూచించారు. కార్యక్రమంలో దేవనకొండ తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలసాని వారి వివాహ వేడుకకు హాజరైన ముక్కా విశాల్ రెడ్డి



**ఓబులవారిపల్లి మార్చి 06(తెలుగు - వెలుగు):** మండలం అమృత వారి పల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం గీతమ్మ గార్ల ఆహ్వానం మేరకు వారి కుమారుడు శివ వెడ్స్ లక్ష్మీ సంధ్యాల వివాహ వేడుకకు మంగంపేట నందుగల నీరుంపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా విశాల్ రెడ్డి ఈ కార్యక్రమం లొ కుటమి నాయుకులు పాల్కొన్నారు.

## జానపద జాతీయ సదస్సుకు డాక్టర్ మూలెకు ఆహ్వానం



**ప్రొద్దుటూరు మార్చి 06(తెలుగు - వెలుగు):** జానపద జాతీయ సదస్సుకు డాక్టర్ మూలె రామమునిరెడ్డికి ఆహ్వానం అందిందని గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దాక్షిణాత్య జానపద విజ్ఞాన సంస్థ వారు (ఫోజిల్స్) మరియు తెలుగుశాఖ, సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త నిర్వహణలో 31వ జాతీయ జానపద సదస్సును తిరుపతిలోని సంస్కృత విద్యా పీఠం తెలుగు శాఖ నందు మార్చి నెల 8,9,10 తేదీలలో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి దక్షిణాది రాష్ట్రాల జానపద విజ్ఞానవేత్తలు పాల్గొననున్నారని, ఫోజిల్స్ ఉపాధ్యక్షులు ఆచార్య బి .కృష్ణా రెడ్డి, ఫోజిల్స్ కార్యదర్శులు ఆచార్య జి. శ్యామల, ఆచార్య పాకనాటి జ్యోతి నేతృత్వంలో జరుగబోతున్న ఈ కార్యక్రమం లో పాల్గొనవలసిందిగా తనను ఆహ్వానించారని వివరించారు. రాయలసీమ జానపద కళా వైభవం అన్న అంశంపై పత్ర సమర్పణ చేయబోతున్నానని తెలిపారు.

## సతీష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పులివెందుల వైఎస్ఆర్సీపీ నాయకులు

**పులివెందుల రూరల్ మార్చి 06(తెలుగు - వెలుగు):** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి వెంకట సతీష్ కుమార్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల టౌన్ అధ్యకుడు గంగాధర రెడ్డి (హాల్), వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు ఖాదర్ భాష, రాజశేఖర్ రెడ్డి, పులివెందుల సోషల్ మీడియా అధ్యక్షుడు జహీర్, జిల్లా మైనారిటీ కార్యదర్శి మొహమ్మద్ భాష మరియు వైసీపీ నాయకులు రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.



## హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తుల పట్ల అసమానతలను రూపుమాపాలి

● జడ్జి లీలా వెంకట శేషాద్రి



**కర్నూలు 06(తెలుగు - వెలుగు):** హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వ్యక్తులు సమాజంలో ఇతర వ్యక్తుల లాగానే అన్ని హక్కులు కలిగి ఉంటారని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ జడ్జి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. గురువారంవైద్య ఆరోగ్యశాఖ లోని జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను రూపుమాపేందుకు ఉద్దేశించిన సహపంక్తి అల్పాహార విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని, ఏ కారణం చేతనైనా ఎవరినైనా వివక్ష కు గురి చేయటం చట్ట రీత్యా నేరమని తెలిపారు. బాధితులు ఎవరైనా న్యాయ సహాయం కొరకు జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థను సంప్రదించ వచ్చునని, వారికి అవసరమైన న్యాయ సహాయం ఉచితంగా అంద చేసేందుకు న్యాయ సేవ సాధికార సంస్థ ఉందని తెలిపారు. అలాగే హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తులెవరైనా ఏదైనా న్యాయ పరమైన సహాయం కొరకు నేస్తం పాజిటివ్ నెట్వర్క్ వారి ద్వారా న్యాయ సేవ సాధికార సంస్థను సంప్రదించవచ్చుని తెలియచేసారు. హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వ్యక్తులకు దాతల సహకారంతో న్యూట్రిషన్ కిట్లను జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా. భాస్కర్ తో కలసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా. భాస్కర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి. కేవలం లైంగిక సంపర్కం, హెచ్.ఐ.వి. ఉన్న తల్లి నుండి బిడ్డకు, రక్త మార్పిడి, కలుషిత సూదులు సిరంజీల ద్వారా మాత్రమే ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని, కలసి ఉండటం, పనిచేయటం, భోజనం చేయటం వంటి చర్యల వల్ల రాదని, అందువల్ల హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వ్యక్తులను వివక్ష కు గురి చేయరాదని తెలిపారు. సమాజంలో ఉన్న వివక్ష వల్ల వారు ఏ.ఆర్. టి. కేంద్రానికి వచ్చి మందులు తీసుకోవటానికి కూడా ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితిలో మార్పు రావాలని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని, వైద్య, ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులు, హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వ్యక్తులతో కలసి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డా. మల్లిఖార్జున రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, టి.హెచ్.వార్డ్ వైద్యాధికారి డా. లీనా రెడ్డి, రిటైర్డు వైద్యాధికారి డా. సుబ్బారాయుడు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృష్ణారెడ్డి, జీవన్, నేస్తం పాజిటివ్ నెట్వర్క్ ప్రెసిడెంట్ సుధారాణి, పాజిటివ్ నెట్వర్క్ సిబ్బంది, విహెచ్ఎస్, షేర్ ఇండియా, వై ఆర్ జి, చైల్డ్ ఫండ్ ఇండియా, శ్రెడ్ సంస్థల సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ పిఠాపురం జరుగుతున్న సభను విజయవంతం చేద్దాం



**దేవనకొండ మార్చి 06(తెలుగు - వెలుగు):** ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభలో ఆలూరు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జనసేన విజయవంతం చేయాలని ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త తెర్నేకల్ వెంకప్ప పిలుపునిచ్చారు. దేవనకొండ మండలం లో ఆవిర్భావ సభ ఏర్పాట్లపై నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి ఆవిర్భావ సభ పోస్టర్ను ఆవిష్కరించిన ఆలూరు జన సేన ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్పఈ సందర్భంగా ఆలూరు జన సేన ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావటంతో జనసైనికులు, వీర మహిళలు రెట్టించిన ఉత్సాహంతో సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆలూరు నియోజకవర్గం లోని 6 మండలముల నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పిఠాపురం ఆవిర్భావ సభను జయప్రదం చేసేందుకు నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు చింతా సురేష్ బాబు, దేవనకొండ మండల కన్వీనర్ ఉచ్చిరప్ప, ఆస్పరి అరవింద్, ఆలూరు చత్ర పతి,చిప్పగిరి చిరంజీవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి/బోయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్ జనసేన పార్టీ జిల్లా నాయకులు సుబ్బయ్య రాయలసీమ జోన్- 2 కార్యక్రమాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు బోయ గోవింద్ మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా నెమలి వాహనంపై ఊరేగిన శ్రీ చంద్రమౌళీశ్వరుడు



**ఉరవకొండ మార్చి 06(తెలుగు - వెలుగు):** గవిమఠ సంస్థానంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా మూడవ రోజు గురు వారం ఉదయం గవి సిద్దేశ్వర దేవస్థానంలో స్వామివారికి సుప్రభాత, పంచామృతాభిషేకాలు జరిగాయి. రాత్రికి శ్రీ చంద్రమౌళీశ్వరుడి నెమలి వాహనం పై పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారిఉత్సవ విగ్రహాలను రథంపై ప్రతిష్టాపించారు. ప్రతిష్టాపన పూజలు చేసిన అనంతరం రథాన్ని గవి మఠ సంస్థానం నుంచి స్థానిక ఎదురు బసవేశ్వర గుడి వరకు లాగారు. ఓం హర హర శంభో అంటూ భక్తి ప్రపత్తులతో రథాన్ని లాగారు. నేత్రపర్వంగా సాగిన నెమలి వాహనోత్సవం తిలకించి భక్తులు ఆనంద పారవశ్యంతో తన్మయత్వం చెందారు ఈ కార్యక్రమంలో ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి, దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కే రాణి, సిబ్బంది సీనియర్ ఉద్యోగస్తులు ఏళ్ల నారాయణస్వామి, గుగ్గిళ్ల గోపి, రఘు, గణేష్ వెంకటేశులు గోపాలకృష్ణ భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. -నేడు అడ్డ పల్లకిలో జగద్గురు : బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం అడ్డ పల్లకి ఉత్సవం జరుపుకుంటారు.. జగద్గురు చెన్న బసవ రాజేంద్ర స్వామి వారు మండల పరిధిలోని బూదగవిలో విడదిగావిస్తారు. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం అడ్డపల్లకిలో బూదగవి నుంచి వెలిగొండ రస్తాలోని విడది మంటపం వరకు పల్లకిలో ఊరేగుతారు. విడది పంటపం నుంచి కరిబసవ స్వామి పాఠశాలలో చదివే విద్యార్థులు మేళ తాళాల మధ్య, బాజా భజంత్రీలతో పురవీధుల గుండా అడ్డ పల్లకిలో ఊరేగుతూ భక్తులకు ఆశీర్వచనాలు అందజేస్తారు. - రాత్రిఐరావత వాహన ఉత్సవం : రాత్రి శ్రీ చంద్రమౌళీశ్వరుడు ఐరావత వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారని దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కే రాణి తెలిపారు.

## రైల్వే పాస్ అప్లికేషన్ కోసం దివ్యాంగులకు సూపరింటెండెంట్ సంతకం



**ప్రొద్దుటూరు మార్చి 06(తెలుగు - వెలుగు):** రైల్వే పాస్ అప్లికేషన్ కోసం దివ్యాంగులకు సూపరింటెండెంట్ ఆనంద బాబు గురువారం సీల్, సంతకం చేశారని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ ఆనంద్ బాబుని కలిసి దివ్యాంగుల రైల్వే పాస్ కొరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవడానికి వదిలారని, అందుకొరకు అప్లికేషన్ ఫారంలో గవర్నమెంట్ డాక్టర్ సంతకము సీల్ అవసర నిమిత్తమై గత 20 రోజులు క్రితం కలిసి సంతకం సీలు పెట్టించుకోని ఆన్లైన్లో అప్లై చేసినాము కానీ రిజిస్టర్ నెంబర్ సీలు క్లారిటీగా లేనివల్ల ఆన్లైన్లో అప్లికేషన్ రిజెక్ట్ అయిన కారణంగా ఆ పని నిమిత్తము మళ్ళీ గురువారం కలిసి మళ్లీ కొత్త అప్లికేషన్ల మీద సంతకం పెట్టి సీలు రిజిస్టర్ నెంబర్ తో సహా వేసి ఇచ్చారని వివరించారు. అదే విధంగా దివ్యాంగులు హాస్పిటల్ లోకి అనారోగ్యంతో ఉన్నప్పుడు, వైద్యం రావడానికి వీలుగా బ్యాటరీ ట్రై సైకిల్స్ తీసుకొని లిఫ్ట్లో రానివ్వడం లేదని తెలిపారు. అందుకు స్పందించిన సూపరింటెండెంట్ ఎప్పుడైనా దివ్యాంగుల వరకు ఎవరైనా మేము కూడా ఎటువంటి అభ్యంతరాలు చెప్పము రావచ్చు అని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంటీఎస్ నాయకులు సుబ్బరాయుడు, జ్యోతి, కేశవ, లక్ష్మి, వెంకట సుబ్బయ్య, భాష, అల్తాఫ్, దివ్యాంగులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు



**ప్రొద్దుటూరు మార్చి 06(తెలుగు - వెలుగు):** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణంలో గురువారం మహిళ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కడప జిల్లా పోలీస్ శాఖ వారు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ, వికసిత ఫౌండేషన్ సంయుక్తంగా కలసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు డిఎస్పి పుతి భావన విచ్చేశారు. పాల్గొన్న మహిళలు, విద్యార్థినిలు వేసినటువంటి ముగ్గులను పరీక్షించి వారిని మెచ్చుకున్నారు. సంస్కృతి సాంప్రదాయం వంటి వ్యవహారాలన్నింటిని కూడా పాటించి వన్నె తెచ్చేది మహిళలే అని డిఎస్పి అన్నారు. అలాగే ఈ సందర్భంగా సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మహిళలు ముగ్గుల పోటీనందే ఇంతటి ప్రతిభ కనబరచడం జరిగిందని, ఒక ప్రణాళిక బద్ధమైనటువంటి వ్యవహారం కుటుంబాన్ని తీర్చిదిద్దే శక్తి మహిళకు ఉంటుందని తెలియజేశారు. శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ మహిళా మణుల కోసం వారి యొక్క ఔన్నత్యం కోసం ఎన్నో కార్యక్రమాలు తాను నిర్వహిస్తున్నానని, అదేవిధంగా ఈ మహిళా దినోత్సవం సందర్భంగా కూడా రేపు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ మాట్లాడుతూ తమ కళాశాల వేదికగా మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సీసీ కోఆర్డినేటర్ గౌరీ శంకర్, దావీద్, డాన్సర్ మహి, భారతి, జ్యోతి, సలీం కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## 70 మంది విద్యార్థులకు,పరీక్ష ప్యాడ్స్,పెన్నులు,స్కేల్స్ అందించిన తెదేపా,యువ నాయకుడు,సగర రవిచంద్ర



**బొమ్మనహాళ్ మార్చి 06(తెలుగు - వెలుగు):** మండల పరిధిలోని, శ్రీధరఘట్ట గ్రామంలోని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న,పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి,ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించుకున్నారు,ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు,సగర రవిచంద్ర హాజరవుతూ,ఈ యొక్క పూజా కార్యక్రమంలో మాట్లాడుతూ,పదవ తరగతి చదువుతున్న,70 మంది విద్యార్థులకు,తప్పకుండా సరస్వతి దేవి కటాక్షంతో మీరందరూ చక్కగా పరీక్షలు రాసి,ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని వారు ఆకాంక్షించారు,అదేవిధంగా 70 మంది పరీక్ష రాసే విద్యార్థిని, విద్యార్థులకు,సగర రవిచంద్ర, చేతుల మీదుగా,పరీక్ష ప్యాడ్, పెన్నులు,స్కేల్స్,ఉచితంగా అందించారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు,సతీష్ బాబు, తెలుగుదేశం సీనియర్ నాయకులు,బండూరు మల్లికార్జున. ఉప్పర లింగప్ప. పురందర. అనిల్. రమేష్. సందీప్. సురేష్. నాగేష్. మరియు ఉపాధ్యాయులు,వినయ్ కుమార్, రంగనాయక్,బసవరాజు,మరియు,విద్యార్థిని,విద్యార్థులు,పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి

**పులివెందుల రూరల్ మార్చి 06(తెలుగు - వెలుగు):** కుక్కల దాడిలో జింక మృతి చెందిన ఘటన పులివెందుల లో చోటుచేసుకుంది. బుధవారం రాత్రి పట్టణ పరిధిలోని ఉలిమెల పొలాల్లో జింక కుక్కల దాడిలో మృతి చెందిందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. గ్రామస్తుల సమాచారం మేరకు గురువారం ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతి చెందిన జింకను పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల పశువైద్యశాలకు తరలించారు. డాక్టర్ రవి కిరణ్ రెడ్డి జింకకు పోస్టుమార్టం చేసి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జింక కడుపుతో ఉన్నందున పరిగెత్తడానికి వీలు లేకపోవడంతో కుక్కలు గొందుకు కొరకడంతో అధిక రక్తస్రావం జరిగి జింక మరణించినట్లు ఆయన తెలిపారు.





# మార్చి 8 నుండి తుడా టవర్స్‌కి వేలంకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**• తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**

**తిరుపతి మార్చి 06(తెలుగు – వెలుగు):** నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ నిర్మిస్తున్న తుడా టవర్స్ కి మార్చి 8 వ తేదీ నుండి వేలం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తెలిపారు. గురువారం ఉదయం నిర్మాణంలో ఉన్న తుడా టవర్స్ ని ఇంజినీరింగ్ అధికారులతో పరిశీలించి, వేలం నిర్వహణపై తుడా కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగరంలోని రాయలచెరువు రోడ్డులో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తుడా టవర్స్ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా 3.6 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులలో తుడా టవర్స్ నిర్మాణం జరుగుతోందని అన్నారు. గ్రౌండ్, ఒకటవ అంతస్థుల్లో 27 దుకాణాలతో వాణిజ్య సముదాయాలు, రెండు, మూడు, నాలుగు అంతస్థులలో ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా 2,3,4 బెడ్ రూమ్ ఫ్లాట్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. నివసించేందుకు 230 ప్లాట్లు ఉంటాయని, అందులో 46 డబుల్ బెడ్ రూమ్స్, 152 ట్రిబుల్ బెడ్ రూమ్స్, 32 నాలుగు బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ ఉంటాయని అన్నారు. మార్చి 8 వ తేదీ 2,3 అంతస్తులకు, 9వ తేదీ 4,5, అంతస్తులకు, 10 వ తేదీ 6, 7 అంతస్తులకు, 11 వ తేదీ 8,9 అంతస్తులకు, 12 వ తేదీ 10, 11 అంతస్తులకు ఉదయం 10 నుండి 1 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు వేలం నిర్వహిస్తామని అన్నారు. తుడా టవర్స్ నందు మోడల్ ఫ్లాట్, గ్యాలరీ ఏర్పాటు చేశామని చూడొచ్చని అన్నారు. ప్రైవేట్ నిర్మాణాలకు దీటుగా నాణ్యమైన మెటీరియల్ ఇందులో వినియోగించామని అన్నారు. ఈ తుడా నగరంలో మధ్యలో ఉండడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ పరిశీలన, సమావేశంలో కార్యదర్శి వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, తదితరులు ఉన్నారు.

# నగరంలో సి.సి.కెమరాల ఏర్పాటుకు ప్రణాళికలు పక్కగా చేపట్టండి

**- స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య**

**తిరుపతి మార్చి 06(తెలుగు – వెలుగు):** నగరంలో ఏర్పాటు చేయనున్న సి.సి.కెమెరాల ఏర్పాటుకు పక్కగా ప్రణాళికలు సిద్ధం చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డిజైన్ స్టూడియో, గ్లో గార్డెన్, గరుడ వారధి, తదితర ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులతో గురువారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగరంలో ఏర్పాటు చేయనున్న సిసి కెమేరాలను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యంగా పోలీసు, హెల్త్, ప్రణాళికా విభాగం అధికారుల పర్యవేక్షణలో ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ లో అన్ని విభాగాలకు ఇబ్బంది లేకుండా ప్లాన్ ప్రకారం గదులు కేటాయించాలని అన్నారు. అలాగే గడువు లోపు పూర్తి నాణ్యతతో నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. డిజైన్ స్టూడియో ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. గ్లో గార్డెన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గరుడ వారదిలో.పెండింగ్ లో ఉన్న పనులు గడువులోపు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈఈ రవి, డి.ఈ.లు రాజు, మహేష్, మధు, డీసీపీ మహాపాత్ర, ఏసిపి బాలాజి, ఏఓ రాజశేఖర్, సిఎఫ్ఓ మల్లిఖార్జున, వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎంఎస్ఎంఈ ల సాధికారతతోనే దేశ సాధికారిక సాధ్యం

**• జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప మార్చి 06(తెలుగు – వెలుగు):** సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ల సాధికారతతోనే.. దేశ సామాజిక, ఆర్థిక పరిపుష్టి సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కడప–పులివెందుల రోడ్డులోని మహాలక్ష్మి ఫంక్షన్ హాలులో యూనియన్ బ్యాంకు వారు ఏర్పాటు చేసిన "మెగా ఎంఎస్ఎంఈ ఔట్ రీచ్ క్యాంపు" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. వారితో పాటు యూనియన్ బ్యాంకు ఎంఎస్ఎంఈ జి.ఎం. జి.కె. సుధాకర్, కడప రీజినల్ మేనేజర్ లక్ష్మీ తులసి హాజరయ్యారు ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ కడప యూనియన్ బ్యాంకు సంస్థ ఎంఎస్ఎంఈ ల కోసం ప్రత్యేక ఔట్ రీచ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో.. పారిశ్రామిక రంగం వైపు అవగాహన పెంచడం అభినందనీయం అన్నారు. ఇప్పటి వరకు ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏ బ్యాంకు కూడా నిర్వహించలేనిది.. యూనియన్ బ్యాంకు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. మన రాష్ట్ర పెట్టుబడి మూలాలన్నీ యూనియన్ బ్యాంకులో నిక్షిప్తమై ఉన్నాయని.. ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు రంగాల నుండి కోట్లాది రూపాయల పెట్టుబడి లావాదేవీలు కొనసాగుతున్నాయన్నారు. దేశంలో 10 లక్షల నుండి 120 కోట్ల పెట్టుబడితో నిర్వహించే ప్రతి పరిశ్రమను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల క్రింద చేర్చడం జగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు.. దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే.. భారీ పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈ ల పురోభివృద్ధి కూడా ఎంతో ముఖ్యం అన్నారు. పరిశ్రమలలో ఒక భాగంగా ఉన్న ఎంఎస్ఎంఈ విభాగాన్ని.. ఒక ప్రత్యేక పారిశ్రామిక రంగంగా ఒక పాలసీని తీసుకురావడం, అందుకు సంబంధించి "ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభిత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను




పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. దేశంలోనే మొట్టమొదటిగా స్వయం సహాయక సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో.. ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతీ ఒక్కరూ ఎదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే.. జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు. రాబోయో రోజుల్లో ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలి కుటుంబం.. ఒక నూతన పారిశ్రామిక వేత్తగా రాణించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలకు వేదికగా యూనియన్ బ్యాంకు ముందుకు వెళుతోందన్నారు. జిల్లాలో నలుమూలల వరకు బ్యాంకు సేవలను విస్తృతం చేస్తున్న యూనియన్ బ్యాంకు వారికి ధన్యవాదాలు తెలియజేసారు. ఎంఎస్ఎంఈ జి.ఎం. జి.కె. సుధాకర్ మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈ లబ్ధిదారులకు సెక్యూరిటీ లేకుండా సుమారు ఐదు కోట్ల రుణాలను అందించేందుకు యూనియన్ బ్యాంకు సంస్థ రుణాలను అందిస్తోందన్నారు. ముఖ్యంగా నారీశక్తి, యువశక్తి వంటి ఔట్ రీచ్ యాక్టివిటీ రుణాలను, చేనేత సంఘాలకు ముద్ర లోన్లు, అలాగే బీసీ వర్గాలకు పిఎం విశ్వకర్మ రుణాలను విస్తృతంగా అందిస్తున్న సంస్థ యూనియన్ బ్యాంకు మాత్రమే అని సగర్వంగా చెబుతున్నామన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందుకుని ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు. యూనియన్ బ్యాంకు కడప రీజనల్ మేనేజర్ లక్ష్మి తులసి మాట్లాడుతూ... ప్రస్తుతం కడప రీజియన్ పరిధిలో 48 బ్రాంచులతో యూనియన్ బ్యాంకు బ్యాంకింగ్ సేవల్లో విస్తృతమైన సేవలు అందిస్తోందన్నారు. జిల్లాలో 551 మందికి 150 కోట్లకు పైగా నారీశక్తి పథకం ద్వారా రుణాలను అందివ్వడం జరిగిందన్నారు. కడప రీజియన్ పరిధిలో ప్రస్తుతం 600 కోట్లతో ఎమ్.ఎస్.ఎంఈ. లకు రుణాలను అందివ్వడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో 400 మంది ఎస్.హెచ్.జి. గ్రూపులకు మంజూరైన రూ.20 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో 200 గ్రూపులకు చెందిన రూ.12 కోట్ల రుణాలకు సంబంధించి మెగా చెక్కులను, మహిళా సంఘ సభ్యులకు, అలాగే.. చేనేత సంఘాలకు మంజూరు చేసిన కోటి రువుఆయాలు, బీసీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన రూ. 6.12 కోట్లను లబ్ధిదారులకు కూడా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అలాగే... ఉమెన్ ఎంపోవర్మెంట్ క్రింద పలువురు ఎంపిక చేసిన మహిళలకు ప్రోత్సాహక బహుమానాలు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్ పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, శ్రీలక్ష్మి హ్యాండ్ లూమ్స్ ఏడీ పిచ్చేసేశ్వర రావు, బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహ, యూబీఐ అన్ని శాఖల బిఎం లు, బ్యాంకు ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

**కడప మార్చి 06(తెలుగు – వెలుగు):** ఆకాంక్ష జిల్లాల (ఆస్పిరేషన్ డిస్ట్రిక్ట్స్) ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారుగురువారం స్థానిక కలెక్టరేట్ బోర్డు రూమ్ హాలు నుండి "ఆకాంక్ష జిల్లాల ఆశయసాధన కార్యాచరణ ప్రగతి"పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబందిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నుండి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్స్ డా.సచిన్ మిట్టల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. అందులో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని(అభివృద్ధి)... ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అనంతరం జిల్లాలో చేపడుతున్న ప్రగతిపై పి పి టి ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ డా.సచిన్ మిట్టల్ కు వివరించారు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరానికి ఒకసారి.. 6 అంశాలకు సంబంధించి.. కీ పారామీటర్ ఇండికేట్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా.. ప్రగతిని లెక్కించడం జరుగుతుందని తెలిపారు. అందులో.. ముఖ్యంగా




హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ – నైపుణ్యాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలు ...మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరుగుతోందని ఆయనకు వివరించారు. అలాగే జిల్లాలో పోస్టల్ శాఖ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సేవలను మెరుగ్గా ప్రజలకు అందజేస్తున్నామని తెలుపగా జిల్లా కలెక్టర్ ను అందుకు ఆయన అభినందించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక స్వాలంబన కార్యక్రమాల ద్వారా స్వయం సహాయక సంఘాలు లబ్ధి పొందుతూ ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. వ్యవసాయ అనుబంధ హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ వంటి రంగాల ద్వారా కూడా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారన్నారు. రాబోవు ఐదు సంవత్స రాలలో మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొంది స్తున్నామని అందుకు అనుగుణంగా స్వయం సహాయక సంఘా లను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తామని వివరించారు. జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అందుకోసం.. సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సంతృప్త స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు సాధించిన ప్రగతి ఆధారంగా.. ప్రోత్సాహకాలను కూడా భారీ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆ మేరకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పీడీ కిరణ్ కుమార్ సిపిఓ హజ్రతయ్య, పరిశ్రమల శాఖ జి ఎం చాంద్బాషా, ఐసిడిఎస్ అధికారిని శ్రీలక్ష్మి, హార్టీ కల్చర్ డిడి సుభాషిని అనిమల్ హస్బండ్రీ జేడీ శారదమ్మ, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజరు జనార్ధన్, పోస్టల్ అధికారులు ఎన్ ఆర్ భాష, తదితర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# పోలీస్ శాఖకు 'వాఘా', 'ఝూన్సీ' సేవలు అభినందనీయం

**కడప టౌన్ మార్చి 06(తెలుగు – వెలుగు): –** పోలీస్ జాగిలాలు 'వాఘా', 'ఝూన్సీ 11 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి, పలు కీలక విధులను సమర్ధవంతంగా నిర్వర్తించడం అభినందనీయమని జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం స్థానిక పెన్నార్ పోలీస్ హాలులో 'వాఘా', 'ఝూన్సీ' పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పేలుడు పదార్థాలను గుర్తించడంలో నేర్పరులు గా పేరుగాంచిన లాబ్రడార్ రిట్రీవర్ జాతికి చెందిన జాగిలాలు 'వాఘా', 'ఝూన్సీ లను అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ కాలంపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ సందర్భంలో కూడా సంపూర్ణ ఆరోగ్యం తో, చురుగ్గా ఉండేలా కంటికి రెప్పలా చూసుకున్న హ్యాండ్లర్ లు డి.పీరయ్య ( ఏ.ఆర్ పి.సి 2342 ), బి.వి కృష్ణయ్య ( ఏ.ఆర్ పి.సి 3093) లను అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు ప్రత్యేకంగా శాలువా కప్పి అభినందించారు. పది సంవత్సరాల పాటు జాగిలాల బాగోగులు చూసుకునే నేపథ్యంలో వాటితో ఏర్పడ్డ అనుబంధాన్ని మున్ముందు కూడా కొనసాగించి జాగ్రత్తగా చూసుకోవాలని ఆకాంక్షించారు. పలు సి.ఎం బందోబస్తు విధులు, వి.వి.ఐ.పి, వి.ఐ.పి ల విధులు, కృష్ణా, గోదావరి పుష్కరాలలో, తిరుమల బ్రహ్మోత్సవాలలో సమర్ధంగా విధులు నిర్వహించి పలువురి ప్రశంసలు పొందడం



అభినందనీయమన్నారు. అంతే కాకుండా అసెంబ్లీ బందోబస్తు విధులు, స్వాతంత్ర్య, రిపబ్లిక్ వేడుకల సందర్భంగా పెరేడ్ నందు ప్రదర్శన చేసి ప్రతిభ కనబరచడం జరిగిందన్నారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో బందోబస్తు విధుల్లో, కౌంటింగ్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడం జరిగిందన్నారు. అదనపు ఎస్.పి(ఏ.ఆర్) బి.రమణయ్య మాట్లాడుతూ 01.12.2013 లో జన్మించిన 'వాఘా ', 9.09.2014 న జన్మించిన 'ఝూన్సీ' ఏడాది పాటు శిక్షణ పొందిన అనంతరం జిల్లా పోలీస్ శాఖలో సేవలను ప్రారంభించాయన్నారు. దేశ సరిహద్దులోని 'వాఘా' వద్ద సైన్యం పౌరుషానికి చిహ్నంగా జాగిలానికి పేరు పెట్టడం జరిగిందన్నారు. శత్రువుల పాలిట కాళిక, ఆశ్రితులకు అమ్మ అయిన ఝూన్సీ లక్ష్మీబాయి పరాక్రమానికి చిహ్నం గా 'ఝూన్సీ' పేరు పెట్టడం జరిగిందని అదనపు ఎస్.పి (ఏ.ఆర్) వివరించారు. పదవీ విరమణ సన్మాన కార్యక్రమం అనంతరం 'వాఘా', 'ఝూన్సీ' లను మేళ తాళాలతో, బాణా సంచా కాల్చుతూ వాటి విడిది గృహాల వద్దకు చేర్చి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాస రావు, ఆర్.ఐ లు శివరాముడు, వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటస్, ఆర్.ఎస్.ఐ లు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్ టీం, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం,
07 మార్చి 2025



## వికలాంగులైన మహిళలకు కూడా అవకాశాలూ కల్పించాలని వినతి

**- వివిధ వికలాంగుల సంఘాల రాష్ట్ర నాయకులు**



**హైదరాబాద్,మార్చి 06(తెలుగు - వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కోటి మంది మహిళలకు ఉపాధి పథకాల్లో 5% ప్రకారం 5 లక్షల వికలాంగులైన మహిళలకు కూడా అవకాశాలూ కల్పించాలని మహిళా శిశు సంక్షేమశాఖ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్ , వికలాంగుల సంక్షే మం శాఖ కమిషనర్ శైలజలకు వినతి పత్రం అందజేశారు.సచివాలయంలో కలిసిన వారిలో యశోద, ఎన్ పి ఆర్ డి వెంకట్, టి వి హెచ్ ఎస్ ఎస్ కిరణ్ గుత్తికొండ, గిద్దె రాజేష్, షఫీ , బంజారా వికలాంగుల సంఘం రమేష్, దివ్యాం గుల నాయకుడు నల్గొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆదివారం పేట గ్రామంలో సీసీ రోడ్ పనులు ప్రారంభం



**రామగిరి,మార్చి 06(తెలుగు - వెలుగు):**పెద్దపల్లి జిల్లా ఆదివారం పేట గ్రామం లో తెలంగాణ రాష్ట్రమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గ్రామంలోని గొల్లవాడ లో ఐదు లక్షల సీసీ రోడ్ పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మైదం బుచ్చయ్య, మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం, మాజీ ఉపసర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీటీసీ కన్నూరి నర్సింగరావు,రామగిరి మండలం యూత్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్,గ్రామ ఎస్సిసిఎల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## షీటీం అవగాహన సదస్సు..



**పెద్దపల్లి,మార్చి 06(తెలుగు - వెలుగు):** షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ..మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలపై,యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్,పెద్దపల్లి వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆమె మరణానికి వారే కారణం.!

**- వారు అవమానించారని పాణం దిస్కుంది..!**



**గోదావరిఖని,మార్చి 06(తెలుగు - వెలుగు):**గోదావరిఖని రమేష్ నగర్ కి చెందిన పల్లెర్ల యశోద (65)అదే కాలనీకి చెందిన మాశెట్టి కళావతి, ఆమె కోడలు మాశెట్టి రమ్యశ్రీ కలిసి "ఇసుర్రాయి" విషయంలో గురువారం మృతురాలు అయిన పల్లెర్ల యశోదను నానా బూతులు తిట్టి, చేతులతో నెట్టి వేయగా క్రింద పడిపోయింది. చుట్టుపక్కల వారు వచ్చి యశోదను లేపి ఇంటికి పంపించగా... ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్లి, కళావతి, రమ్యశ్రీ అందరి ముందు బూతులు తిట్టి నెట్టివేయగా కింద పడటంతో అట్టి అవమానం భరించలేక మధ్యాహ్నం తన ఇంట్లో పూజ గది దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలు కుమారుడు పల్లెర్ల రాజు, తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు వన్ టౌన్ ఎస్ఐ భూమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సిఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా.కడవెండి వేణుగోపాల్ కుమారుడు వివాహం

**● వివాహ వేడుకలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నివారించడంతో ప్రముఖులతో ప్రశంసలు అందుకున్న ప్రకృతి ప్రేమికుడు డా.కడవెండి**

**ఖమ్మం, మార్చి 06(తెలుగు - వెలుగు):** డా. కడివెండి వేణుగోపాల్ కుమారుని వివాహం దేశ వ్యాప్తంగా పలువురు గౌరవనీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుందని , గౌరవనీయ గవర్నర్లు , ముఖ్యమంత్రులు వారి కుటుంబానికి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారని , ఈ వివాహాన్ని డా. కడవెండి వేణుగోపాల్ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా నిర్వహించడం జరిగిందని , పాటు , ప్రతి అతిథికి మొక్కలను అందజేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఒక ఉదాహరణగా నిలిచారని , పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన విశేష సేవలకు అనేక అవార్డులు లభించాయి అని ఆంధ్రప్రదేశ్ గౌరవనీయ గవర్నర్ శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ డా.కడవెండి వేణుగోపాల్ కుటుంబానికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారని , డా. కడవెండి వేణుగోపాల్ కుమారుడు శ్రీ చక్రదర్ , చి.ల.సౌ. హసికల వివాహ మహోత్సవం 2025 మార్చి 2న హైదరాబాదులో, మార్చి 4న ఖమ్మంలో జరిగిన సందర్భంగా గౌరవ గవర్నర్ తమ శుభాకాంక్షలను తెలిపారని , ఆయన తన అభినందనల పత్రంలో వివాహ ఆహ్వానాన్ని అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు . అయితే అనివార్య కారణాల వల్ల హాజరుకాలేనందుకు విచారం




వ్యక్తం చేస్తూ , నూతన వధూవరులకు సౌఖ్యమైన , ఆనందభరిత దాంపత్య జీవితం సాగాలని ఆకాంక్షించారు . అలాగే వారికి దైవ ఆశీర్వాదాలు లభించాలనీ కోరారు . పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా. కడవెండి వేణుగోపాల్ పర్యావరణ పరిరక్షణలో ఎంతో కీలక పాత్ర పోషించారని వారి కుమారుని వివాహ మహోత్సవం అతి వైభవంగా , పలువరు ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడిందని , ఒడిశా గౌరవనీయ గవర్నర్ శ్రీ హరి బాబు కంభంపాటి కూడా ఈ శుభావసరాన్ని పురస్కరించుకుని డా. కడవెండి వేణుగోపాల్ కుటుంబానికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారని , మార్చి 2 , 2025న హైదరాబాదులో జరిగిన వివాహానికి తమ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ , వధూవరులకు ఆనందభరిత జీవితం లభించాలని ఆశీర్వదించారని అన్నారు , ఐ ఇ మిజోరం గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ లాల్దుహోమా డా. కడవెండి వేణుగోపాల్ కుటుంబానికి , వారి కుమారుని వివాహానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారని , ఈ శుభ సందర్భంలో వారు వదూవరులకు కలకాలం శుభసంపదలు , ఆనంద జీవితం లభించాలని ఆకాంక్షించారు . అంతేకాకుండా డా. వేణుగోపాల్ పర్యావరణ పరిరక్షణలో చేసిన విశేష కృషిని కొనియాడుతూ , వారి పట్టుదల , కృషిని అభినందించారని . నాగాలాండ్ గౌరవనీయ గవర్నర్ శ్రీ లా. గణేశన్ కూడా డా. కడవెండి వేణుగోపాల్ కుటుంబానికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారని , ఈ వివాహం సందర్భంగా వారు వధూవరులకు ప్రేమ , సంతోషాలతో నిండిన దాంపత్య జీవితం లభించాలని ఆశీర్వదించారని , ఐబీ గుజరాత్ గౌరవనీయ ముఖ్యమంత్రి డా. కడవెండి వేణుగోపాల్ కుమారుని వివాహానికి శుభాకాంక్షలు తెలియజేశారని ఈ శుభ సందర్భంలో వదూవరులు ఆనందభరిత జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారని , డా. కడవెండి వేణుగోపాల్ కుటుంబ సభ్యులు వివాహ శుభాకాంక్షలు పంపిన గౌరవనీయులందరికీ తమ హృదయపూర్వక కృతజ్ఞతలు స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు .

# రాష్ట్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు నశించాలి

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా బోగ శ్రావణి**

**జగిత్యాల,మార్చి 06(తెలుగు - వెలుగు):**కాంగ్రెస్ ప్రభుత్వ రైతు మరియు విద్యార్థి వ్యతిరేక విధానానికి నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ. జవహర్ నవోదయ విద్యాలయాన్ని అడ్డుకుంటున్న మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలకు విద్యా పరంగా ప్రయోజనం కలిగేలా జవహర్ నవోదయ విద్యాలయాన్ని జక్రాన్పల్లి మండలం కలిగోట్ వద్ద భూకేటాయింపు జరగాలని జిల్లా కలెక్టర్ ని ఆయన కోరారు. అయితే మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ షుగర్ ఫ్యాక్టరీకు చెందిన కేవలం 8 ఎకరాల భూమిలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్మాణం జరపాలని ప్రతిపాదనలు పంపించారు. నవోదయ విద్యాలయ స్థాపనకు కనీసం 30 ఎకరాల భూమి అవసరం ఉండగా, కేవలం 8 ఎకరాలు మాత్రమే ఇచ్చి, విద్యాలయ ఆమోదానికి అడ్డుతగిలే సుదర్శన్ రెడ్డి నవోదయ విద్యాలయం శాంక్షన్ కాకుండా అభివృద్ధికి నిరంతరం అడ్డుపడుతున్నా రని అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ గురించి కమిటీ వేయడం జరిగింది కానీ అప్పుడు కూడా ఏమీ చేయలేని పరిస్థితి మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ వేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే పునరుద్ధరణ చేపడతామని చెప్పి దొంగ హామీలు ఇచ్చి ఇప్పుడు ఉన్నటువంటి కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బుద్ధి తక్కువగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్ మరియు గవర్నమెంట్ ఉమ్మడి ఆధీనంలో ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఏ విధంగా నవోదయ స్కూల్ కి కేటాయిస్తారు వాళ్లు బుద్ధి తెచ్చుకొని ఆలోచించాలి నిజం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి కేంద్ర బిందువు అయిన షుగర్ ఫ్యాక్టరీ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ కి ఎసరు పెట్టారు దాని సబ్ సెంటర్ అయినా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా అంతే అని చెప్పకనే చెప్పారు జగిత్యాల జిల్లాలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు మరి ముఖ్యంగా మంత్రి శ్రీధర్ బాబు కమిటీలో ఉన్నటువంటి నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వాళ్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి నిజం షుగర్ ఫ్యాక్టరీలు ఎప్పుడు పున ప్రారంభిస్తారు ఇప్పటికిప్పుడే ప్రకటించాలి అదేవిధంగా నవోదయ విద్యాలయానికి వెంటనే స్థలాన్ని కేటాయించాలి లేకపోతే ఈ అసమర్థపు పాలన చేస్తున్నటువంటి సీఎం రేవంత్ రెడ్డి గద్దె దిగిపోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మాట్లాడుతూ. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు, విద్యా సంస్థలు మంజూరు చేస్తోంది. కానీ కాంగ్రెస్



ప్రభుత్వం మాత్రం అసత్య ప్రచారాలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిని సంకుచిత ఆలోచనలతో అడ్డుకుంటోంది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, BJYM రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, పిల్లి శ్రీనివాస్, జగిత్యాల్ నియోజకవర్గం మరియు ధర్మపురి నియోజకవర్గ మండల అధ్యక్షులు మరియు జిల్లా మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గూడ్స్ షెడ్‌ను కొత్తపల్లిలో ఏర్పాటు చేశాకనే కరీంనగర్‌లో మూసివేయాలి...



**● రైల్వే హ్యాండిలింగ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం...**

**కరీంనగర్,మార్చి 06(తెలుగు - వెలుగు):** కరీంనగర్ రైల్వే గూడ్స్ షెడ్ ను ఏప్రిల్ నెలలో కొత్తపల్లిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా, కొత్తపల్లిలో పూర్తిస్థాయిలో షెడ్ ఏర్పాటు చేశాకనే కరీంనగర్లో గూడ్స్ షెడ్ ను క్లోజ్ చేయాలని, దకరీంనగర్ డిస్ట్రిక్ట్ రైల్వే హ్యాండిలింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది లక్ష్మీనారాయణ, కార్యదర్శి అబ్దుల్ సమద్ నవాబ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. గురువారం నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా దకరీంనగర్ డిస్ట్రిక్ట్ రైల్వే హ్యాండిలింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని లీగల్ అడ్వైజర్, ప్రముఖ న్యాయవాది ఈ. మధుసూదన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ది లక్ష్మీనారాయణ అబ్దుల్ సమద్ నవాబ్ లో




మాట్లాడుతూ హెచ్ అండ్ టి కాంట్రాక్టర్స్ ఇబ్బందులు రైల్వే కి సంబంధించిన 24 గంటల లోడింగ్ అన్ లోడింగ్ హమాలీల కొరత వారి సమస్యలు లారీ యజమానుల వివిధ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం వేదికగా ఉపయోగపడనుంది అని చెప్పారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ మరియు గూడ్స్ షెడ్ ఏప్రిల్ మాసంలో కొత్తపల్లికి తరలిస్తున్న నేపథ్యంలో కొత్తపల్లిలో గూడ్స్ షెడ్ ల సౌకర్యాలతో ఆధునిక హక్కులతో ప్రారంభించాకనే కరీంనగర్ లో ఉన్న గూడ్స్ షెడ్డును మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఖమ్మం జిల్లాలో ఇదేవిధంగా గూడ్స్ షెడ్యూల్ మరో చోటికి తరలించి కొత్తది ప్రారంభించకుండా పాతది మూసివేస్తే ఖమ్మంలో విపరీతమైనటువంటి సమస్యలను రైల్వే హైడెల్లింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. రారైస్,బాయిల్డ్ రైస్, మక్కలు,ఎరువుల రవాణాకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం రైల్వే శాఖకు, ఎఫ్ సి ఐ అధికారులకు, సివిల్ సప్లై శాఖకు, మార్కెట్ శాఖల అధికార యంత్రాంగానికి త్వరలో తమ సంఘం తరఫున వినతి పత్రాలు అందజేస్తామన్నారు. రైతులకు లారీ ఓనర్లకు హమాలీలకు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఉత్తర తెలంగాణకు గుండెకాయగా ఉన్న కరీంనగర్ రైల్వే జంక్షన్ ను రవాణా పరిధిలో పూర్తిస్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సౌకర్యాలు కల్పించాలని ప్రజా రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బోయినపల్లి నర్సింగరావు, కోశాధికారి పోకల రవి, ఉపాధ్యక్షులు తోడుపనూరి కరుణాకర్, కాచం రవీందర్, చింతకింది శ్రీనివాస్, సయ్యద్ షర్ఫుద్దీన్, సహాయ కార్యదర్శి సురేష్, సయ్యద్ మొయిజుద్దీన్, పోకల సాంబయ్య, గుండేటి వేణు, సభ్యులు సొల్లేటి శంకరయ్య గిరిధర్లాల్ జోడి, రాజేశ్వర్ రెడ్డి, గోలి రవి, కాశెట్టి మహేష్, నలుమాచు సంతోష్ పాల్గొన్నారు.

# బీమా పాలసీలపై జీఎస్టీ దందా !




పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిదశ ముగిసింది. మలిదశ సమావేశాలు మార్చి పదినుంచి పక్షం రోజులు జరుగనున్నాయి. ఇవే అత్యంత కీలకమైన రోజులు. విపక్షానికి ఇది నిజంగా పరీక్షాకాలం. వారు అనేకానేక సమస్యలను లేవనెత్తడానికి అవకాశం కొనితెచ్చుకోవాలి. గొడవలతో బాయ్‌కాట్లతో సమస్యలు పరిష్కారం కావు. ఇందులో అత్యంత ప్రధానమైనది జిఎస్టీ అని గుర్తించాలి. జిఎస్టీతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న బాదుళ్లను చర్చించాలి. ఎందుకంటే అధికార పార్టీ కాబూలీవాలాల లాగా వసూళ్లకు తెగిస్తోంది. పదేళ్లుగా పోరాటం చేస్తే..ఆదాయపు పన్నును 12 లక్షలకు చేర్చినా అందులోనూ మెలికలే పెట్టారు. మధ్యతరగతి ప్రపజలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఆర్థిక అంశాలపై పార్లమెంట్‌లో చర్చించడం లేదు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి మాత్రమే తమ వాదనలు చేస్తోంది. బిజెపి ఎంపిలు కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకోవడం లేదు. కుక్కిన పేనుల్లా మోడీ ముందు మోకరిల్లుతున్నారు. ఆహా మోడీ..ఓహో మోడీ అంటూ భజనలు చేయడానికే సమయం కేటాయిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. ఎవరైనా చర్చించినా దానిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడితో విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. జిఎస్టీపై గత పార్లమెంట్ సమావేశాల్లో ఆమె చేసిన ఎదురుదాడి ప్రసంగమే ఇందుకు నిదర్శనం. జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై కేంద్ర ప్రభుత్వ 18 శాతం జిఎస్‌టి విధించడం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్టంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారం పై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, గతేడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుం టున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించడంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా దీనిని లేవెనెత్తినా..ఆయనను ఈగలాగా తీసిపారేశారు. ఆయన సూచనలకు విలువనివ్వలేదు. దీంతో పాలసీలపై పడే భారం మరింత పెరుగుతుం దన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. ఆరోగ్య పాలసీలను పక్కన పెట్టి ప్రభుత్వం ఇచ్చే ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆరోగ్యశ్రీలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇది కాస్తా కార్పోరేట్ ఆస్పత్రులను ప్రోత్సహించేలా మారుతోంది. నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. గతేడాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్టాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయారని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిసు ్తన్నాయి. తాజా గణాంకాల ప్రకారం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ బారిన పడి దేశంలో ఏటా 58 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. మెర్సర్ మార్ష్ బెనిఫిట్స్ (ఎమ్ఎమ్‌బి) హెల్త్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ఆసియా ఖండంలోని మెడికల్ క్లయిమ్‌లలో 55 శాతం క్యాన్సర్, 43 శాతం రక్తప్రసరణ వ్యవస్థ ఆధారిత వ్యాధులు ఉంటున్నాయి. మన దేశంలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీవన శైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేయడం తప్పనిసరి అవసరంగా మారింది. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంల పైనే ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరంలో 8,263 కోట్ల రూపాయలు వసూలైందని ఆనాటి కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో తెలిపారు. అది చాలదన్నట్లు మరింతగా ప్రజల నుండి వసూళ్లు చేయాలని కేంద్రం భావిస్తోంది. 18 శాతం జిఎస్‌టి విధించడం ద్వారా ఏటా 24 వేల కోట్ల రూపాయలు కేంద్ర బొక్కసానికి చేరుతున్నాయని అంచనా! ప్రజల రక్త మాంసాలతో ఖజానాను నింపాలని చూడటం సబబు కాదు. దుర్మార్గమైన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరిచుకోవాలి. దీనిపై పోరాటం ఒక్కటే శరణ్యం. లేదా దీనిపై కేంద్రమే ఓ నిర్ణయం తీసుకుని జీవితబీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టీ ఎత్తేయాలి. పేద, మధ్య తరగతి ప్రజలు రక్తమాంసాలు వెచ్చించి కడుతున్న పాలసీలపై జిఎస్టీ విధించడం దుర్మార్గం కాక మరోటి కాదని మోడీ ప్రభుత్వం గుర్తించాలి.

# బంగారం.. బంగారమవుతోంది

**● అందనంతగా రోజురోజుకూ పెరుగుదల ● పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకులు ● పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భారంగా ధరల పెరుగుదల**

**న్యూఢిల్లీ,మార్చి6:** బంగారం..బంగారమవుతోంది. అందనంతగా రోజురోజుకూ ధరల పెరుగుదలకలవరానికి గురిచేస్తోంది. పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకుల మాటలతో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భారంగా ధరల పెరుగుదల సామాన్యులకు భారంగా మారింది. ఇలా బంగారం, వెండి ధరలు అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లోనే బంగారం ధరలు అమాంతంగా పదివేలకు పైగా పెరిగాయి. దీంతో దాని దూకుడు ఎలా ఉందో గమనించవచ్చు. శుభకార్యాలు, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలు రోజు రోజుకు ప్రజలకు అందనంతగా పెరుగుతున్నాయి. బంగారం ధర పెరగడానికి అంతర్జాతీయ పరిణామాలు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారీఫ్‌హెచ్చరికలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత, ఫెడ్? వడ్డీ రేట్లు వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ బంగారం ధర భారీగా పెరిగిన నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడం తప్పనిసరి అవుతోంది. ప్రధాన నగరాలలో బంగారం ధరలు ఎలా అటుఇటుగా ఒకే రేట్లను పలుకుతున్నాయి. హైదరాబాద్‌లో ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 80,660గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 87,990గా నమోదైంది. విజయవాడలో సైతం ఈ రేట్లే కొనసాగుతున్నాయి. విశాఖపట్నంలో కూడా ధరలు ఇలాగే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములు రూ. 80,810 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 88,140గా ఉంది. కోల్‌కతాలో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర రూ. 80,660 పలుకుతోంది. 24 క్యారెట్ల గోల్డ్.. 87,990గా ఉంది. ముంబై, బెంగళూరు, కేరళలోనూ ఇవే రేట్లు కొనసాగుతున్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల ధర 10 గ్రాములు రూ. 80,660 ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములు రూ. 87,990గా ఉంది. అలాగే పూణెలో 22 క్యారెట్ల గోల్డ్ రూ. 80,660 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ. 87,990గా నమోదైంది. అహ్మదాబాద్?లో.. 22 క్యారెట్ల ధర రూ. 80,710 కాగా.. 24 క్యారెట్ల పసిడ ధర రూ. 88,040గా కొనసాగుతోంది. భువనేశ్వర్ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,660.. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 87,990గా ఉంది. దేశంలో వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం కేజీ వెండి ధర రూ. 100 తగ్గి రూ. 97,900 వద్ద కొనసాగుతోంది. క్రితం రోజు ఈ ధర రూ. 98,000గా ఉండేది.

# అధికార కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే షాక్

**● ఎమ్మెల్సీ ఎన్నికల్లో చతికిలపడ్డ పార్టీ**
**● క్షేత్రస్థాయిలో కానరాని సమన్వయం**
**● అధికారం దక్కడంతో ప్రజలకు దూరంగా కార్యకలపాలు**






**కరీంనగర్,మార్చి6:** రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే షాక్ తగిలింది. కాంగ్రెస్ కొత్త వ్యయహారాల ఇన్‌ఛార్జ్ ఇక్కడికి వచ్చిన సమయంలోనే ఎమ్మెల్సీ ఫలితాలు చేదు అనుభవాన్ని చూపాయి. కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్తాయిలో పనిచేయాలని, నటనలు చేయొద్దని హెచ్చరిస్తున్న నేపథ్యంలోనే రెండు ఎమ్మెల్సీలను బిజెపి కైవసం చేసుకుంది. ఇది ఓ రకంగా అధికార కాంగ్రెస్‌కు హెచ్చరిక లాంటిది. ఉత్తర తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా భావించే ఈ ఎన్నికల్లో రెండు స్థానాలను బిజెపి ఎగురేసుకు పోయింది. గ్యాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలను రెండూ బిజెపి ఖాతాలో పడ్డాయి. ఇది ఓ రకంగా విద్యావంతుల్లో కాంగ్రెస్ పట్ల నిరసనలకు నిదర్శనంగా చూడాలి. ఉద్యోగాల భర్తీపై నిరుద్యోగుల్లో ఉన్న నిసనగా చూడాలి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీలో మల్క కొమురయ్యలు విజయం సాధించారు. ఉమ్మడి కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాన్ని ఆరేళ్ల క్రితం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెగ్గిన కాంగ్రెస్‌కు ఇప్పుడు అధికారంలో ఉన్నా ఎదురుదెబ్బ తగిలింది. సిటింగ్ స్థానం కావడం... రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున తప్పనిసరిగా గెలిచి తీరాలని అధిష్ఠానం పీసీసీకి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేసినా చివరికి ఓటమి తప్పలేదు. త్వరలో మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల్లో నియామకాలు, పీసీసీ కార్యవర్గంలో పదవుల పంపకం ఉంటుంది కాబట్టి ఆశావహులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేస్తారని తొలుత అందరూ భావించారు. కానీ వారు కూడా పెద్దగా క్షేత్రస్థాయిలో తిరగలేదు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు వచ్చే మెజార్టీనే ఎమ్మెల్యేల పనితీరుకు గీటురాయిగా పరిగణిస్తామని పార్టీ ముందే అంతర్గతంగా చెప్పినా ఫలితం లేకపోయింది. కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టాలని భాజపాకు పరోక్షంగా మద్దతు ఇచ్చేందుకు భారాస లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తాము ముందే పలుమార్లు చెప్పినా ఈ వ్యూహాన్ని ఛేదించేందుకు క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో పనిచేయలేదని అధికార పార్టీ నేతలు పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సొంత జిల్లా నిజామాబాద్‌లో సైతం నేతలు సరిగా పనిచేయలేదు. పైగా ఆయన పీసీసీ పగ్గాలు చేపట్టిన తరవాత నేరుగా జరిగిన తొలి ఎన్నిక ఇది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఓటర్ల దగ్గరకు వెళ్లి చెప్పి ఆకట్టుకోలేకపోయారు. ఓటర్లంతా పట్టభద్రులు కావడంతో వారిని ఆకట్టుకోవడానికి ప్రత్యర్థులు సోషల్ మీడియాలో ప్రచారాన్ని ప్రధాన అస్త్రంగా వినియోగించుకుంటే కాంగ్రెస్ నేతలు ఈ విషయంలో పట్టనట్లు వ్యవహరించారనే విమర్శలున్నాయి. అభ్యర్థి ఎంపికలో జాప్యం జరగడం, ముందు నుంచి అనుకున్నవారికి కాకుండా చివరి క్షణంలో మరొకరికి టిక్కెట్ ఇవ్వడం కూడా పార్టీకి నష్టం కలిగించిందన్న విమర్శలు ఉన్నాయి. పోలింగ్‌కు కొద్దిరోజుల ముందు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి మూడు చోట్ల సభలు పెట్టినా ఫలితం దక్కలేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ భారాస ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండటంతో కాంగ్రెస్, భాజపాల మధ్య ద్విముఖ పోరు గురించే ఎక్కువగా చర్చ జరిగింది. కానీ బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గట్టి పోటీనివ్వడం కాంగ్రెస్‌ను దెబ్బతీసింది. వాస్తవానికి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ తనకే వస్తుందని హరికృష్ణ చాలా ముందు నుంచే క్షేత్ర స్థాయిలో పనిచేశారు. చివరిక్షణంలో నరేంద్‌రెడ్డిని తెరపైకి తేవడంతో హరికృష్ణ బీఎస్పీ నుంచి బరిలోకి దిగడం కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మారింది. హరికృష్ణకు టికెట్ ఇవ్వాలని కోరిన కొందరు కాంగ్రెస్ నేతలు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి విజయానికి కష్టపడి పనిచేయలేదని తెలుస్తోంది. ఉద్యోగులకు, రిటైరైన వారికి బిల్లుల చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వం బాగా ఆలస్యం చేస్తుండటం కూడా విద్యావంతుల్లో అసంతృప్తి ఉన్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గం 15 జిల్లాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. ఈ జిల్లాల పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు మంత్రులు, నలుగురు ఇంఛార్జి మంత్రులు, 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. పైగా భారాసకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు. నేరుగా ఎమ్మెల్యేలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ ఇంఛార్జులను సైతం నియమించింది. ప్రధాన ప్రత్యర్థి భాజపాకు నలుగురు ఎంపీలుండటం, వారిలో ఒకరు కేంద్ర మంత్రి అయిన ందున గట్టిగా పోరాడతారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడికక్కడ పార్టీ స్థానిక శ్రేణులతో కలసి వ్యూహం రచించాలని సీఎం రేవంత్‌రెడ్డి ముందే సూచించారు. కానీ క్షేత్రస్థాయిలో చాలామంది ఆ మేరకు శ్రద్ధతో పనిచేయలేదు. ఈ ఎన్నికలతో ఓ రకంగా అధికార పార్టీకి హెచ్చరిక లాంటిది. మంత్రులు విమర్శలకే పరిమితం అవుతున్నారు. పనులు జరగడం లేదు. మూసపద్ధతిలో పాలన సాగిస్తున్నారు. ఇచ్చిన హామీలు పక్కన పెట్టినా, రోజువారీ కార్యక్రమాలు సజావుగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

# తెలంగాణ ప్రీమియర్ లీగ్ వచ్చేస్తోంది

**• హైదరాబాద్?లో కొత్త క్రికెట్ స్టేడియానికి అడుగులు**

**• 150 ఎకరాల్లో స్టేడియం నిర్మాణం**



హైదరాబాద్‌లో కొత్త క్రికెట్ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటున్నట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు తెలిపారు. అలాగే తెలంగాణలో 10 ఉమ్మడి జిల్లాల్లో పది కొత్త మైదానాలను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. రీసెంట్?గా ఈటీవీ భారత్?కు జగన్ మోహన్ రావు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఎక్స్?క్లూజివ్? ఇంటర్వ్యూలో ఆయన కీలక విషయాలు వెల్లడించారు. 'హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అనేది తెలంగాణ మొత్తానికి చెందినది. నాలుగు కోట్ల ప్రజలకు చెందినది. హైదరాబాద్?లో ఒకే మైదానం ఉంది. జింఖానాలాంటి సదుపాయాలున్న స్టేడియాలను 10 ఉమ్మడి జిల్లాల్లో నిర్మించాలనుకుంటున్నాం. రాజీవ్ గాంధీ స్టేడియం సీటింగ్ కెపాసిటీ 37,000. నేను తెలంగాణ ప్రభుత్వాన్ని 100 ఎకరాలకు పైగా భూమిని ఇవ్వాలని అభ్యర్థించాను. అక్కడ 60,000–లక్ష మంది కూర్చునే సామర్థ్యం గల స్టేడియాన్ని నిర్మించాలనుకున్నాము' 'తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఇదే విషయంపై అభ్యర్థించాం. దీనికి సానుకూలంగా స్పందిస్తూ 150 ఎకరాలు ఇస్తామని ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. మేము 100 ఎకరాలు అడిగితే, ప్రభుత్వం కొత్త స్టేడియం కోసం 150 ఎకరాలు ఇస్తామని చెప్పింది. అక్కడ 30- 40 మినీ స్టేడియాలు, కార్ పార్కింగ్?తో కూడిన పెద్ద మైదానాన్ని నిర్మిస్తాం. ఒకటి లేదా రెండేళ్లలో మేము ఆ ప్రక్రియను ప్రారంభిస్తాం' అని జగన్? మోహన్ రావు తెలిపారు. బేగంపేట్ విమానాశ్రయానికి సమీపంలో 4,000- 5,000 ఎకరాల భూమితో కొత్త నగరాన్ని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి నాకు చెప్పారు. అందులోనే క్రీడా సౌకర్యాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని ఆయన అన్నారు. గోల్ఫ్ అసోసియేషన్, ఇతర అసోసియేషన్లకు అక్కడే భూమి ఇస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్?కు కూడా అక్కడే 150 ఎకరాల భూమిని కేటాయిస్తారు. ఐపీఎల్?లో తెలంగాణకు చెందిన ఎక్కువ మంది ప్లేయర్లను ఫ్రాంచైజీలు తీసుకోలేదు. సిరాజ్, తిలక్ వర్మను మాత్రమే రెండు ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాయి. నేను చాలా ఐపీఎల్ ఫ్రాంచైజీలను మరికొంత మంది ఆటగాళ్లను తీసుకోవాలని అభ్యర్థించాను. కానీ, వారి అవసరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారు. మన ఆటగాళ్లను ఐపీఎల్?లో తీసుకోవట్లేదు. ముంబయి, కర్ణాటక, చెన్నై (తమిళనాడు) లీగ్?ల్లో ఆడిన ప్లేయర్లను కొనుగోలు చేస్తున్నారు. అందుకే తెలంగాణ ప్రీమియర్ లీగ్ ప్రారంభిస్తున్నాం. ఐపీఎల్?లో ఎంపికయ్యేందుకు ఆటగాళ్లకు ఈ లీగ్ బాగా ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఐసీసీ ఛైర్మన్, బీసీసీఐ మాజీ కార్యదర్శి అనుమతి ఇచ్చేందుకు సహకరించారు. తెలంగాణ ప్రీమియర్ లీగ్ కు అనుమతి ఇచ్చినందుకు బీసీసీఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హేమాంగ్ అమీన్?కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఐపీఎల్ ముగిసిన తర్వాత జూన్?లో తెలంగాణ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కావొచ్చు. టీపీఎల్?ను మొదటి రెండేళ్ల 6–8 జట్లతో ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నాం. ఆ తర్వాత అవసరం అయితే 10 జట్లను ఏర్పాటు చేస్తాం. అపెక్స్ కౌన్సిల్, ఏజీఎంలతో సంప్రదించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటాం. కొత్త ప్రతిభను ప్రోత్సహించడానికే టీపీఎల్. కొత్త ఆటగాళ్లను తీసుకొని వారికి ఉప్పల్ స్టేడియం, మా అకాడమీలలో కోచింగ్ ఇవ్వాలనుకుంటున్నాం. రాజీవ్ గాంధీ స్టేడియంలో టీపీఎల్ అన్ని మ్యాచ్?లు జరుగుతాయి.

# షమీ మంచి నీళ్లు తాగడం నేరం కాదు

**• క్రికెటర్‌కు బాసటగా ముస్లిం మత పెద్దలు**

చాంపియన్స్ ట్రోఫీలో ఆడుతున్న భారత ఆటగాళ్ల ఏకాగ్రతను దెబ్బతీసేలా మహమ్మద్ షమీపై కొంత మంది చేస్తునన విమర్శలు మంచిదని కాదన్న ముస్లిం మత పెద్దలు అంటున్నారు. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీ ఎనర్జీ డ్రింక్ తాగుతున్న వీడియో వైరల్‌గా మారింది. ప్రస్తుతం రంజాన్ మాసం నడుస్తోందని ముస్లింలు అందరూ రోజా ఉపవాసాలు పాటించాలని భావిస్తున్నారు. కనీసం మంచి నీళ్లు కూడా తాగరని అంటున్నారు. ఈ నిబంధనను షమీ ఉల్లంఘించాడని కొంత మంది మత పెద్దలు ఆరోపణలుచేస్తున్నారు. క్రీడాకారులు మైదానంలో ఆడుతున్నపుడు గ్లూకోజ్ వాటర్ లేదా మరేదైనా డ్రింక్స్ తాగుతారు. బాడీ అలసిపోకుండా ఉండేందుకు ఎనర్జీ కోసం ఇలా చేస్తారు. ఒకవేళ ఏదైనా ఆట ఆడుతున్నపుడు దాహం వేసినా ఎనర్జీ డ్రింక్ తాగకపోతే అది డీహైడ్రేషన్‌కు గురై కళ్లు తిరిగే అవకాశం ఉంటుంది. అందువల్లనే క్రీడాకారులు మైదానంలో కాస్త బ్రేక్ తీసుకుని మరీ డ్రింక్స్ తాగుతారు. అందుకే షమీ తప్పేమీ చేయలేదని.. చాలా మంది మద్దతు తెలుపుతున్నారు. పవిత్ర మాసంలో ఉపవాసాలు ఉండాలి కానీ.. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి.. మినహాయింపును ఇస్లాం ఇచ్చిందని ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రతినిధి తెలిపారు. షమీని నిందించడం కరెక్ట్ కాదని అత్యధిక మంది ముస్లిం మత పెద్దలు స్పష్టం చేస్తున్నారు. పాకిస్తాన్ ఆటగాళ్లు అందరూ అదే పని చేస్తున్నారన్న సంగతిని గుర్తించాలని అంటున్నారు. షమీపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్న వారెవరికీ ఇస్లాంపై సరిగ్గా అవగాహన లేదని ఎక్కువ మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగాషమపై కొందరు చేసిన విమర్శలు అసూయతోనే చేశారని అంటున్నారు.

# ఐపీఎల్ 2025లో బీసీసీఐ కఠిన నిబంధనలు

**• ఆటగాళ్ల క్రమ శిక్షణ కోసం కొత్త ఆంక్షలు!!**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 త్వరలోనే మొదలు కానుంది. మొత్తం 10 ఫ్రాంచైజీలకు కొత్త నిబంధనలు అమలు చేయనుంది బీసీసీఐ. ఈ నిబంధనలు ఆటగాళ్లతో పాటు కుటుంబసభ్యులకు కూడా వర్తించనుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇవి కాస్త కఠినమైన ఆంక్షలే. ఆటగాళ్లు ఇకపై టీమ్ బస్సులోనే ప్రయాణ చేయడం, కుటుంబసభ్యులు డ్రెస్సింగ్ రూమ్స్‌లో ప్రవేశించకూడదనే నిబంధనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో పాల్గొనే ఆటగాళ్లు ప్రాక్టీసు కోసం టీమ్ బస్సులోనే ప్రయాణించాల్సి ఉంటుంది. వ్యక్తిగత వాహనాల్లో రాకూడదు. ఐపీఎల్ మ్యాచ్ అనంతరం జరిగే ప్రజంటేషన్ వేడుకల్లో స్లీవ్‌లెస్ జెర్సీలు ధరించకూడదు. ఫార్మల్ డ్రెస్సింగ్ ఉండాలి. ఇది పాటించకపోతే మొదటిసారి వార్నింగ్ ఇస్తారు. రెండోసారి జరిమానా విధిస్తారు. ఆటగాళ్లు తమ గుర్తింపు కార్డును విధిగా వెంట తెచ్చుకోవాలి. ఐపీఎల్ ప్రాక్టీసు రోజుల్లో కుటుంబసభ్యులు, స్నేహితులు డ్రెస్సింగ్ రూమ్‌లో ప్రవేశించడానికి వీల్లేదు. మ్యాచ్ ప్రాక్టీసు జరిగేటప్పుడు మాత్రమే సిబ్బందిని డ్రెస్సింగ్ రూమ్‌లోకి అనుమతిస్తారు. ఆటగాళ్ల స్నేహితులు, కుటుంబసభ్యులు ఇతర వాహనాల్లో ప్రయాణం చేయాలి. బౌండరీ లైన్ వెలుపల ఉన్న ఎల్ఈడీ బోర్డులపై బంతిని కొట్టకూడదని బీసీసీఐ హెచ్చరించింది. ఆటగాళ్లలో మరింత క్రమశిక్షణ పెంచేందుకే కఠినమైన నియమాలు అమలు చేస్తున్నట్టు బీసీసీఐ తెలిపింది.

# దక్షిణాఫ్రికా మోస్ట్ అన్ లక్కీ జట్టు

**- సెమీస్‌లో ఎక్కువసార్లు ఓడిన జట్టుగా రికార్డు**

ఐసీసీ టోర్నీల్లో దక్షిణాఫ్రికాకు ఇంకా దురదృష్టం వెంటాడుతూనే ఉంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టేబుల్ టాపర్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా సెమీస్‌లో మరోసారి ఓడిపోయింది. సెమీస్‌లో ఓడిపోవడం షరా మామూలే అన్నట్టుగా కివీస్ చేతిలో పరాజయంతో ఇంటి దారిపట్టింది. దక్షిణాఫ్రికాలో అగ్రశ్రేణి ఆటగాళ్లున్నారు. మ్యాచ్‌ను నిలబెట్టి నెగ్గించే సత్తా సామర్థ్యం కలిగిన ప్లేయర్లు ఉన్నారు. అయినా ప్రతిసారీ అదే దురదృష్టం ఓటమి రూపంలో వెంటాడుతుంటుంది. లీగ్ దశ వరకూ అద్భుతంగా ఆడి ఆ తరువాత వెనుదిరగడం ఆ జట్టుకు అలవాటుగా మారింది. ఇప్పటి వరకూ ఐసీసీ వన్డే టోర్నీల్లో 10 సార్లు సెమీఫైనల్స్ ఆడిన ప్రోటీస్ జట్టు 9 సార్లు ఓడిపోయింది. సెమీస్‌లో ఎక్కువసార్లు ఓడిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. ప్రతిసారీ భారీ అంచనాలతో అడుగు పెట్టడం ఆ తరువాత ఒత్తిడికి గురై ఓడిపోవడం సాధారణమైపోయింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 1998 తొలి ఎడిషన్ గెలిచిన దక్షిణాఫ్రికా ఆ తరువాత ఏ మెగా టోర్నీలోనూ విజయం సాధించలేదు. 2000, 2002 ఛాంపియన్స్ ట్రోఫీల్లో సెమీ ఫైనల్స్‌కు చేరినా రెండు సార్లు టీమ్ ఇండియా చేతిలో ఓడిపోయింది. 2006, 2013 సీజన్లలో కూడా సెమీస్‌లో అడుగుపెట్టి ఓడిపోయింది. ఇప్పుడు తాజాగా 2025లో కూడా సెమీస్ వరకూ టేబుల్ టాపర్గా నిలిచి న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. వన్డే ప్రపంచకప్‌లో కూడా దక్షిణాఫ్రికా పరిస్థితి ఇలానే ఉంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 1992 ప్రపంచకప్ వాస్తవానికి దక్షిణాఫ్రికాకు తొలి వరల్డ్ కప్. మొదటి ప్రయత్నంలోనే సెమీస్‌కు చేరింది. వర్షం కారణంగా ఇంగ్లండ్ చేతిలో ఓడిపోయింది. 1999 ప్రపంచకప్‌లో కూడా సెమీస్‌లో అడుగుపెట్టి ఆస్ట్రేలియాతో గెలవాల్సిన మ్యాచ్ను టై చేసుకుంది. రన్‌రేట్ ఆధారంగా ఆస్ట్రేలియా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆ తరువాత 2007లో ఆస్ట్రేలియా చేతిలో, 2015లో న్యూజిలాండ్ చేతిలో ఇదే పరిస్థితి. 2015 సెమీఫైనల్ అయితే పూర్తిగా దక్షిణాఫ్రికా స్వయం కృతాపరాధం. ఈ మ్యాచ్‌లో వర్షం కారణంగా 43 ఓవర్లకు మ్యాచ్ కుదించడంతో ప్రోటీస్ జట్టు నిర్ణీత 43 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం కివీస్ టార్గెట్ 298 అయింది. ఈ మ్యాచ్‌లో గ్రాంట్ ఇలియట్‌ను రన్ అవుట్ చేసే ఛాన్స్‌ను దక్షిణాఫ్రికా మిస్ చేసుకోవడంతో మ్యాచ్ చేజారిపోయింది. తాజాగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో కూడా ఓటమితో కంట తడిపెట్టుకున్న దృశ్యాలు ఇప్పటికీ క్రికెట్ అభిమానులు మర్చిపోలేరు.

# వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ముష్ఫికర్ రహీమ్

సీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఇంకా ముగియలేదు. అంతకు ముందే రిటైర్మెంట్లు ప్రారంభమయ్యాయి. సెమీఫైనల్ ఓటమి తర్వాత ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ వన్డే క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పుడు మరో గొప్ప ఆటగాడు రిటైర్ అయ్యాడు. బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్ కూడా వన్డే క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాన్ని ఆయన తన ఫేస్బుక్ పేజీలో ప్రకటించాడు. బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్ ఫేస్బుక్ లో ఇలా రాశాడు.. "ఈ రోజు నుంచి వన్డే ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాను. కెరీర్ మొత్తం ఎంతో నిజాయితీతో, అంకితభావంతో దేశానికి ప్రాతినిధ్యం వహించాను . అయితే గత వారం రోజుల్లో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. 19 ఏళ్లగా మద్దతు ఇచ్చిన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులకు ధన్యవాదాలు. "అని తన మనసులోని మాటను బయటపెట్టాడు. ముష్ఫికర్ రహీం 2006 ఆగస్టులో జింబాబ్వేపై వన్డే అరంగేట్రం చేశాడు. ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో అత్యధిక మ్యాచ్ లు ఆడిన బంగ్లాదేశ్ ఆటగాడిగా నిలిచాడు. రహీమ్ 274 మ్యాచ్ లు ఆడి 36.42 సగటుతో 7,795 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. ముష్ఫికర్ రహీం కెరీర్ లో బెస్ట్ స్కోరు 144 పరుగులు. వికెట్ కీపర్ గా 243 క్యాచ్ లు పట్టాడు. స్టంప్స్ వెనుక 56 స్టంపింగ్ లు చేశాడు.2025 ఛాంపియన్స్ ట్రోఫీలో ముష్ఫికర్ రహీమ్ బ్యాటింగ్ లో పూర్తిగా విఫలమయ్యాడు. రెండు మ్యాచ్ లలో రహీమ్ కేవలం రెండు పరుగులు మాత్రమే చేశాడు. భారత్ తో జరిగిన మ్యాచ్ లో గోల్డెన్ డక్ అయ్యాడు. అక్షర్ పటేల్ తన వికెట్ తీసుకున్నాడు. న్యూజిలాండ్ తో జరిగిన తన కెరీర్ లోని చివరి మ్యాచ్ లో అతను 2 పరుగులు చేశాడు. ముష్ఫికర్ రహీమ్ 2022లో టీ20లకు గుడ్ బై పలికారు. ఇక మీద టెస్టులు మాత్రమే ఆడనున్నట్లు తెలుస్తోంది.



# ఫైనల్లో ఆడనున్న మ్యాథ్యూ హెన్రీ

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ పోరుకు రంగం సిద్ధమైంది. క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న ఈ తుది పోరులో భారత్ – న్యూజిలాండ్ తలపడనున్నాయి. అయితే ఈ పోరులో భారత్ కు గట్టి సవాల్ ఎదురుకానున్నట్లు తెలుస్తోంది. టీమిండియాను దెబ్బ కొట్టడమే లక్ష్యంగా కివీస్‌కు చెందిన ఓ ప్రమాదకర ఆటగాడు ఈ ఫైనల్ బరిలోకి దిగనున్నాడు. అతడు మరెవరో కాదు న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాథ్యూ హెన్రీ. వాస్తవానికి అతడు గాయం కారణంగా రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆడలేదు. దీంతో అతడు ఫైనల్ లో కూడా ఆడడని అంతా భావించారు. కానీ ఇప్పుడతడు తుది పోరు బరిలోకి దిగుతాడని స్పష్టత ఇచ్చాడు కివీస్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్. దీంతో భారత జట్టుకు ఓ తలనొప్పి వచ్చి పడిందని క్రికెట్ అభిమానులు అనుకుంటున్నారు. ఎందుకంటే మ్యాథ్యూ హెన్రీకి భారత్ పై వన్డేల్లో మంచి రికార్డు ఉంది. అతడు భారత్ పై 11 వన్డేలు ఆడి 21 వికెట్లు తీశాడు. భారత్ పై అతడి బౌలింగ్ యావరేజ్ 21, ఎకానమీ 4.48, స్ట్రైక్ రేట్ 28గా ఉంది. మొత్తంగా ఇది మూడో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన ఇది. వన్డేల్లో నెదర్లాండ్, శ్రీలంక తర్వాత భారత్ పై అతడు అద్భుతంగా రాణించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గ్రూప్ స్టేజ్ మ్యాచులోనూ.. దుబాయ్ లో భారత్ పై హెన్రీ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ లో 5 వికెట్లు తీసి 42 పరుగులు చేశాడు. భారత్ పై అతడికి బెస్ట్ బౌలింగ్ పెర్ఫార్మెన్స్. దుబాయ్ లాంటి స్లో పిచ్ పై తన ఫాస్ట్ బౌలింగ్ తో మ్యాథ్యూ హెన్రీ మంచి ప్రభావం చూపించగలడు. పైగా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తరచుగా అతడి బౌలింగ్ లో వికెట్ కోల్పోతున్నాడు. కాబట్టి అతడు తిరిగి రావడం కూడా భారత్ పై ఒత్తిడి పెంచే విషయమనే చెప్పాలి. ఫైనల్ మ్యాచ్ లో అతడు కీలకంగా రాణిస్తాడనడంలో ఎటువంటి సందేహం లేదు. అతడి నుంచి భారత్ కు ముప్పు ఉందనే చెప్పాలి. కాబట్టి భారత్ జట్టు అతడిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక వ్యూహంతో బరిలోకి దిగాల్సిన అవసరముంది.






# వీరి పిచ్చి పీక్స్‌లోకి వెళ్లింది..

**● వంద రూపాయల నోటుపై గాంధీజీ ప్లేస్‌లో అల్లుఅర్జున్ ఫొటో**

పుష్ప సినిమాతో బన్నీ (అల్లుఅర్జున్) నేషనల్ అవార్డ్ కూడా అందుకున్నాడు. ఇక రీసెంట్‌గా పుష్ప2 చిత్రంతో పలకరించగా, ఈ మూవీ కూడా సూపర్ డూపర్ హిట్ అయింది. ఏదేమైన పుష్ప ఫ్రాంచైజీతో అల్లు వారబ్బాయి అందరివాడు అయిపోయాడు. ఇప్పుడు ఆయన తదుపరి సినిమాల గురించి చర్చ జోరుగా నడుస్తుంది. పలువురు దర్శకుడు క్యూలో ఉండగా,ముందుగా ఏ డైరెక్టర్‌తో చేస్తాడా అని అందరి ముచ్చటించుకుంటున్నారు. అయితే అల్లు అర్జున్ ఈ విషయంలో ఏ మాత్రం తొందరపడడం లేదు. పుష్ప కోసం అనుకోకుండా ఐదేళ్లు తీసుకున్నానని.. ఇకపై ఏడాదికి రెండు సినిమాలు కాకపోయినా కనీసం ఒక్కటైనా చేస్తానంటూ ఆ మధ్య అభిమానులకు బన్నీ ప్రామిస్ చేశారు. అయితే ఆయనకి ఇప్పుడు ఉన్న మార్కెట్ దృష్ట్యా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాస్త కష్టమే. మొన్నటి వరకు త్రివిక్రమ్‌తో సినిమా అన్నారు. సడన్‌గా రేసులోకి అట్లీ వచ్చారు. త్రివిక్రమ్ సినిమా ఇప్పట్లో ఉండకపోవచ్చని నాగవంశీ కూడా ఆ మధ్య హింట్ ఇచ్చారు. దాదాపు అట్లీ, బన్నీ కాంబో ఫిక్సైపోయినట్లే. అట్లీ ప్రస్తుతం తన టీంతో అల్లు అర్జున్ కోసం స్టోరీ సిట్టింగ్స్ మొదలు పెట్టారు. సన్ పిక్చర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో ప్లాన్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే అల్లు అర్జున్ క్రేజ్ రోజు రోజుకి ఏ రేంజ్‌లో పెరుగుతుందో మనం చూస్తూనే ఉన్నాం. ఆయనకి ఆర్మీ కూడా ఉంది. కొందరు అభిమానులు బన్నీని ఎక్కడికో తీసుకెళ్లాలని పిచ్చి పనులు చేస్తున్నారు. తాజాగా వంద రూపాయలు నోటుపై బన్నీ ముఖ చిత్రం ఉన్న ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గాంధీ తాతని బదులు పుష్పరాజ్ ని పెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు పుష్పరాజ్ ఫ్యాన్స్. కాని దీనిని కొందరు తప్పు పడుతున్నారు. మీ పిచ్చి పీక్స్ కి వెళ్లిందిగా అని కామెంట్ చేస్తున్నారు.

# శ్రీలీలకు ఆఫర్ల మీద ఆఫర్లు..

శ్రీలీల ప్రధానంగా తెలుగు, కన్నడ సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తుంది. ఆమె 2017లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. 2019 కన్నడ కిస్‌తో పాటు తెలుగులో పెళ్లి సందడి, ధమాకా వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది. తెలుగు ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది ఈ బ్యూటీ. తర్వాత తెలుగు వరుస సినిమాలు చేస్తు బిజీగా ఉన్న ఈ వయ్యారి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం రండి.. 14 జూన్ 2001న డెట్రాయిట్ లోని మిచిగాన్ లో ఒక తెలుగు కుటుంబంలో జన్మించింది శ్రీలీల. బెంగుళూరులో పెరిగింది. ఆమె తల్లి స్వర్ణలత బెంగళూరులో గైనకాలజిస్ట్. స్వర్ణలత పారిశ్రామికవేత్త సూరపనేని శుభాకరరావుతో విడిపోయిన తర్వాత స్వర్ణలతకు లీల జన్మించింది. తన చిన్నతనంలోనే 5 ఏళ్ల వయసులో భరతనాట్యంలో శిక్షణ ప్రారంభించింది. ఆమె డాక్టర్ కావాలని కోరికతో 2022లో ఆమె చివరి పూర్తి చేసింది ఈ వయ్యారి. 2017లో చిత్రాంగద అనే తెలుగు హారర్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ సినిమలో ప్రధాన పాత్రలో కనిపించిన సింధు తోలాని చిన్నప్పటి పాత్రలో నటించింది . తర్వాత కిస్ అనే కన్నడ చిత్రంతో తొలిసారి కథానాయకిగా కనిపించింది. 2021లో పెళ్లి సందడి సినిమాతో కథానాయకిగా తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది. ఇందులో ఈమె నటనకి సైమా వైదికపై మోస్ట్ ప్రామిసింగ్ న్యూకమర్ అవార్డు అందుకుంది. తర్వాత ధమాకా చిత్రంలో హీరోయిన్ గా నటించి బ్లాక్ బ్లాక్ బస్టర్ అందుకుంది. దీనికి సైమా ద్వారా ఉత్తమ నటి అవార్డు అందుకుంది. తర్వాత వరుస సినిమాలు చేసింది. 2023లో స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, వంటి సినిమాల్లో నటించగా భగవంత్ కేసరి మాత్ర మే ఆకట్టుకుంది. 2024లో గుంటూరు కారంలో నటించిన అది ఆశించిన ఫలితాన్ని అందుకో లేకపోయింది. అదే ఏడాది పుష్పా 2లో స్పెషల్ సాంగ్ చేసి అలరించింది. ప్రస్తుతం నితిన్ సరసన రాబిన్?హుడ్, రవితేజకి జోడిగా మాస్ జాతర, పవన్ కళ్యాణ్ పక్కన ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. అలాగే తమిళంలో శివ కార్తికే యన్ హీరోగా వస్తున్న పరాశక్తిలో కథానాయికగా నటిస్తు ంది. హిందీలో ఓ సినిమాకి సైన్ చేసింది.



# అందం.. అభినయంతో ఆకట్టుకుంటున్న మృణాళిని రవి

మృణాళిని రవి తమిళం, తెలుగు చిత్రాలలో నటించి కథానాయకిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. సినిమాల్లో ఆమె నటనతో ప్రేక్షకులను తనదైన శైలిలో ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ తన సినిమా అప్డేట్స్, ఫొటోలతో అభిమానులను అలరిస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేరేసింది. చీరలో ఈ బ్యూటీని చుసిన కుర్రాళ్ల వావ్, సూపర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 10 మే 1995న కేంద్రపాలిత ప్రాంతం అయినా పాండిచ్చేరిలో ఓ సాధారణ తమిళ కుటుంబంలో పుట్టి, పెరిగింది మిర్నాళిని రవి. అందంతో పాటు అభినయంతో ప్రేక్షకులను తనదైన నటనకి ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. బెంగుళూరులోని ఈస్ట్ పాయింట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ పట్టభద్రురాలైంది. బెంగుళూరులోనిలో సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌గా పనిచేసింది. నటనపై ఆసక్తితో తన ఉద్యోగాన్ని విడిచిపెట్టింది. తమిళం, తెలుగు భాషలలో సుపరిచితురాలు. డబ్స్మాష్ వీడియోలను అప్‌లోడ్ చేస్తూ సోషల్ మీడియాలో పేరు తెచ్చుకుంది. దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా ఆమె వీడియోలలో ఒకదాన్ని చూసి తనను ఆడిషన్ కోసం పిలిచి తన సినిమాలో ఎంపిక చేసారు. ఆలా 2019లో సూపర్ డీలక్స్ అనే ఓ తమిళ చిత్రంలో ఏలియన్ అమ్మాయిగా సినీ అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ. తర్వాత అదే ఏడాది వరుణ్ తేజ్ గద్దలకొండ గణేష్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించి తెలుగు తెరకు పరిచయం అయింది. 2023లో సయ్యద్ సోహెల్ కి జోడిగా ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు, సుధీర్ బాబుకి జంటగా మామా మశ్చీంద్ర చిత్రాల్లో కనిపించింది. ఇటీవల తమిళ రొమాంటిక్ కామెడీ డ్రామా చిత్రం రోమియో సినిమాతో ఆకట్టుకుంది ఈ అందాల తార.





# డైరెక్టర్ అట్లీకుమార్‌తో బన్నీ సినిమా ప్లాన్

ఒకరు వెయ్యి కోట్ల క్లబ్ లో తాజాగా చేరిన సౌత్ స్టార్ – మరొకరు తన హిందీ సినిమాతో వెయ్యి కోట్లు చూసిన తమిళ డైరెక్టర్. ఇప్పుడు వీరిద్దరూ కలిస్తే 'రెండు వేల కోట్లు' అవుతుందా ఏంటని అనుకుంటున్నారు. ఏమో గుర్రం ఎగరావచ్చు. ఇంతకూ ఆ ఇద్దరు ఎవరంటారా!? స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, యంగ్ అండ్ ఎనర్జిటిక్ డైరెక్టర్ అట్లీ కుమార్. 'పుష్ప– ద రూల్' రిలీజై రికార్డులు కొట్టేయగానే బన్నీ తరువాతి సినిమా ఏంటనే చర్చ ఫ్యాన్స్ లో ఊపందుకుంది. త్రివిక్రమ్ డైరెక్షన్ లో బన్నీ సినిమా అని కొందరు, కాదు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించబోతున్నాడని ఇంకొందరు అన్నారు. వారిద్దరూ కాకుండా తమిళ దర్శకుడు అట్లీ కుమార్ తో సాగడానికి బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎందుకని బన్నీ అట్లీ వైపు మొగ్గాడు అన్న ప్రశ్నకు సరైన సమాధానమే వినిపిస్తోంది. అదేమిటంటే – అట్లీ దగ్గర బన్నీకి తగ్గ స్క్రిప్ట్ సిద్ధంగా ఉందట! అంతేకాదు శరవేగంగా ఆ సినిమాను పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికను కూడా అట్లీ రూపొందించుకున్నాడట. ఈ అంశాలు నచ్చడం వల్లే బన్నీ, అట్లీ సినిమాకు ఓటేసినట్టు సమాచారం. ఆ సినిమా షూటింగ్ జరుగుతూ ఉండగా, త్రివిక్రమ్, సందీప్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందుగా సబ్జెక్ట్ తయారు చేసుకుంటే వారి సినిమాలోనే బన్నీ నటించబోతాడనీ తెలుస్తోంది. అంతేకాదు, ఈ సినిమా కోసం ఇప్పటికే బన్నీ విదేశాలకు వెళ్ళి మేకోవర్ అయ్యాడట. అందులో భాగంగానే స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాడట. ప్రస్తుతం బన్నీకి ఆల్ ఇండియాలో ఉన్న ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొనే అట్లీ కథను రూపొందించాట. ఈ సినిమాను పాన్ వరల్డ్ మూవీగానూ సిద్ధం చేయాలని అట్లీ తపిస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో మరో కీలకమైన పాత్రకు తమిళ హీరో శివకార్తికేయన్‌ను ఎంపిక చేసుకున్నట్టూ తెలుస్తోంది. ప్రస్తుతం సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో శివకార్తికేయన్ నటిస్తున్నాడు. సుధతో తన పార్ట్ మొత్తం ఏప్రిల్ లోగా చిత్రీకరించాలని శివకార్తికేయన్ కోరినట్టు సమాచారం. మే నుండి బన్నీ సినిమాలో తాను పాల్గొనబోతున్నానని శివకార్తికేయన్ సన్నిహితులకు చెప్పినట్టూ వినిపిస్తోంది. 'అమరన్'తో తెలుగునాట కూడా క్రేజ్ సంపాదించుకున్న శివకార్తికేయన్ బన్నీ సినిమాలో నటించడమంటే విశేషమే! ఇదిలా ఉంటే బన్నీ – అట్లీ సినిమాలో హీరోయిన్ గా జాన్వీ కపూర్ నటిస్తోందట. ఆమెతో పాటు మరో ఐదుగురు విదేశీ అందాలభామలు కూడా బన్నీతో జోడీ కట్టనున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి ఏ విధంగా చూసినా, ఈ సినిమాను ఇంటర్నేషనల్ ఆడియెన్స్ ను టార్గెట్ చేసుకొనే అట్లీ తీసేలా ఉందని తెలుస్తోంది. మరి చకచకా షూటింగ్ జరిపేసి, ఈ చిత్రాన్ని ఎప్పుడు అట్లీ జనం ముందు నిలుపుతాడో చూడాలి.

# రాంగోపాల్ వర్మకు హైకోర్టులో ఊరట

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమాకు సంబంధించి నమోదైన కేసులో విచారణపై హైకోర్ట్ స్టే విధించింది. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు కొంతమంది వ్యక్తులను ఉద్దేశించి తీయడంతో పాటు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆర్జీవీపై మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బండారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన సీఐడీ పోలీసులు ఆర్జీవీకి నోటీసులు ఇవ్వడంతో పాటు విచారణకు హాజరుకావాలని కోరారు. అయితే సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశాడు. అయితే ఈ పిటిషన్‌కి సంబంధించి ఆర్జీవీ తరపు న్యాయవాదులు నేడు తమ వాదన వినిపిస్తూ.. 2019లో విడుదలైన సినిమాపై ఇన్నాళ్లకు ఫిర్యాదు చేయడం సమంజసం కాదని వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఫిర్యాదు చేయడం ఏంటి? అని ప్రశ్నించింది. అలాగే ఈ కేసుపై విచారణకు స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్జీవీపై సీఐడీ తదుపరి చర్యలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656